జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528



రంగారెడ్డి | సోమవారం 1 జూన్ 2026 | సంపుటి : 16 | సంచిక : 307 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com





## సైబరాబాద్ లో వీకెండ్--స్పెషల్ డ్రంక్ డ్రైవ్

# 293 మందిపై కేసులు

**శేరిలింగంపల్లి,మే 31 (ప్రజాజ్యోతి):**
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ఏడిసిపి ట్రాఫిక్ ×,జి హన్మంతరావుతెలిపారు.ఈ డ్రైవ్‌లో భాగంగా 293 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.241 ద్విచక్ర వాహనదారులు,11 ఆటోలు,39 కార్లు, 02 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి.బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 244 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,26 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,23 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (25.05.2026--30.05.2026) లో173 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.04 మందికి జరిమానా,జైలు శిక్ష,05 మందికి జరిమానా,సోషల్ సర్వీస్,164 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

## కెసిఆర్ ను కలిసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**తలకొండపల్లి,మే 31 (ప్రజాజ్యోతి)**



ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులు,పార్టీ బలోపేతం,ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం.కల్వకుర్తి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు,ప్రజల అభిప్రాయాలు,స్థానిక నాయకత్వం పనితీరు,భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గోలి శ్రీనివాస్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు గ్రామస్థాయి నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమాలను భారీ ఎత్తున చేపట్టాలని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డికి కెసిఆర్ సూచించారు.కల్వకుర్తి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని,పార్టీ కార్యకర్తలు మరియు నాయకులను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కేసీఆర్ సూచించినట్లు గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధి,సంస్థాగత బలోపేతం కోసం కెసిఆర్ అన్ని విధాలుగా అండగా ఉంటానని గోలి శ్రీనివాస్ రెడ్డికి హామీ ఇచ్చినట్లు సమాచారం.ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిణామాలు,భవిష్యత్ ఎన్నికల వ్యూహాలు,యువతను పార్టీ వైపు ఆకర్షించే కార్యక్రమాలు,సామాజిక వర్గాల వారీగా పార్టీ విస్తరణ,ప్రజలతో మమేకమయ్యే కార్యాచరణ ప్రణాళికలపై కూడా చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.కల్వకుర్తి నియోజకవర్గంలో పార్టీకి ఉన్న బలమైన ప్రజాభిమానం మరింత పెరిగేలా కార్యాచరణ రూపొందించాలని,ప్రతి గ్రామంలో పార్టీ కార్యకలాపాలు చురుకుగా కొనసాగించాలని కేసీఆర్ సూచించారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయాలని ఆయన పేర్కొన్నారు.

## దేవుళ్లు మార్చని బతుకులు.. మహనీయులు మార్చారు!



- ఆలూరులో పూలే, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ
- మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి
- పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

## గజ్జెల కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్

.రమేష్ మృతిపై బీఆర్ఎస్ నాయకుల సంతాపం



**బోయిన్ పల్లి, మే 31:**



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, సీనియర్ నాయకుడు తలసాని సాయికిరణ్ యాదవ్ తదితరులు ఆదివారం ఖైరతాబాద్‌లోని గజ్జెల కుటుంబ నివాసాన్ని సందర్శించి పరామర్శించారు.ఈ సందర్భంగా కంటోన్మెంట్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్ సోదరుడు గజ్జెల రమేష్ ఆకస్మిక మరణం పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ విషాద సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ శ్రేణులు గజ్జెల కుటుంబానికి అండగా ఉంటాయని కేటీఆర్ భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు.గజ్జెల రమేష్ మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్న నాయకులు, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు

-ఆలయం వద్ద భక్తులకు అన్నదానం

-జాతర ఉత్సవాలకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపిన

-ఆలయ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి

**తాండూరు మే 31 ప్రజా జ్యోతి :-** గత నెల మే 1 న ప్రారంభమైన కొత్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు మే 31 వరకు ప్రశాంతంగా జరిగాయి. ఆదివారం రోజు పౌర్ణమి కావడంతో జాతర ఉత్సవాలకు పలు ప్రాంతాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు శ్రీ రేణుక ఎల్లమ్మ మాతను దర్శించుకుని ఎల్లమ్మ తల్లి మా పైన మీ కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండేలాగున దీవించు తల్లి అంటూ ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఏడాదిలో రైతులు పాడి పంటలతో పాటు సుఖ సంతోషాలతో ఉండేలాగున మములందర్నీ దీవించు తల్లి అంటూ భక్తులు ప్రదక్షిణలు చేశారు. జాతర ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజు పౌర్ణమి కావడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు







కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా గత నెల రోజులుగా కొనసాగిన జాతర ఉత్సవాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలందించిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అంటూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ పాలకవర్గం సభ్యులు కాపు సుజాత, పూట్యా నాయక్, చెవిటి నర్సిములు, జినుగూర్తి రాజు, చాకలి రాజు, రాయిపల్లి లక్ష్మి,దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ నవీన్, పెద్దలు చంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిల్, గ్రామ ఉపసర్పంచ్ బైండ్ల రాజు, కాపు వెంకట్ రెడ్డి,శంషో ద్దీన్, రేణుక, శాంతప్ప, వాలంటీర్లు



దేవాదాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజలు యువకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం రైతులకు ఇబ్బందులు







-సరిపడని గోనె సంచులు

-లారీలు రాక అవస్థలు

-వడ్ల తూకంలో ఆలస్యం

-సరిపోని తాడిపత్రిలతో రైతులు ఆందోళన

**బషీరాబాద్ మే 31 ప్రజా జ్యోతి ం:**వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సరిపడని గోనె సంచులు అందుబాటులో లేకపోవడంతో రవాణా కోసం లారీలు సమయానికి రాకపోవడం వల్ల కాటలో జాప్యం జరగడం తాడిపత్రిల కొరత వంటి సమస్యలతో రైతుల ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో కాశీంపూర్, దామర్ చెడ్, బషీరాబాద్, మైల్వార్, కొత్లాపూర్, నవల్గా, తదితర గ్రామాల్లో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చి రోజుల తరబడి వేచి చూడవలసిన పరిస్థితి నెలకొంది గోనెసంచుల కొరత కారణంగా ధాన్యాన్ని నిల్వ చేయడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. రైతులు వాపోతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా తాడిపత్రిలు సరిపోక ధాన్యం తడిసిపోతుందని దీంతో నాణ్యత దెబ్బతిని ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు లారీలు అందుబాటులో లేకపోవడంతో కేంద్రాల్లో నిలువ పేరుకుపోతున్నాయని రైతులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వము సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గోనెసంచులు తాడిపత్రిలో లారీలను తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచి రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు రైతుల కష్టార్జిత పంట వర్షాలకు తడిసి నష్టపోకుండా తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మైనారిటీ విద్యార్థులకు గోల్డెన్ ఛాన్స్

- ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తులకు ఆహ్వానం
- మైనారిటీ వెల్ఫేర్ అధికారిఎం సుధీర్

**వికారాబాద్ ప్రతినిధి, మే 31( ప్రజా జ్యోతి):** మైనారిటీ విద్యార్థుల ఉన్నత విద్యకు తోడ్పడే ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మైనారిటీ సంక్షేమ అధికారి (ఇంచార్జి) ఎం. సుధీర్ తెలిపారు. ఫాల్ సీజన్--2026 కోసం జూన్ 1 నుంచి 30 వరకు ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా అమెరికా, యుకె, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మనీ, దక్షిణ కొరియా, జపాన్, ఫ్రాన్స్, న్యూజిలాండ్ వంటి దేశాల్లో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ కోర్సులకు ప్రవేశం పొందిన అర్హులైన మైనారిటీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు ప్రభుత్వ నిర్దేశించిన అర్హత ప్రమాణాలను పూర్తి చేసి, తమ దరఖాస్తులను అధికారిక వెబ్‌సైట్ ద్వారా సమర్పించాలన్నారు. జూన్ 30 సాయంత్రం 5 గంటల వరకు ఆన్లైన్ దరఖాస్తులను సమర్పించవచ్చు. అనంతరం, దరఖాస్తు హార్డ్ కాపీతో పాటు అవసరమైన పత్రాలు, ధృవపత్రాలను జూలై 31 సాయంత్రం 5 గంటలలోపు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయం, వికారాబాద్‌లో



సమర్పించాలని సూచించారు. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు రూ.20 లక్షల వరకు ఆర్థిక సహాయం, అదనంగా వన్-వే విమాన ప్రయాణ ఖర్చుగా గరిష్ఠంగా రూ.60,000 (లేదా వాస్తవ ఖర్చు, ఏది తక్కువైతే అది) అందజేయబడుతుందని తెలిపారు. పత్రాల పరిశీలనలో నకిలీ సర్టిఫికెట్లు సమర్పించినట్లయితే అభ్యర్థులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వయస్సు, విద్యార్హత, కుటుంబ ఆదాయం వంటి పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచిస్తూ, వికారాబాద్ జిల్లా అర్హులైన మైనారిటీ విద్యార్థులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వివోఏలకు పని భారం తగ్గించాలి

మండల వివో ఏల సంఘం అధ్యక్షురాలు పవిత్ర.

**మోమిన్‌పేట మే 31( ప్రజా జ్యోతి):** గ్రామీణ పేదల అభివృద్ధి కోసం పనిచేస్తున్న వివోఏలపై రోజురోజుకూ పెరుగుతున్న పని భారం తగ్గించాలని మోమిన్‌పేట మండల వివోఏల సంఘం అధ్యక్షురాలు పవిత్ర ప్రభుత్వాన్ని కోరారు. వివిధ శాఖలకు సంబంధించిన పనులను ఒకే సిబ్బందితో నిర్వహించడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆమె తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సంఘాల నిర్వహణ, లబ్ధిదారుల వివరాల సేకరణ తదితర బాధ్యతలతో పాటు అదనపు పనులు అప్పగించడం వల్ల విధుల నిర్వహణలో ఒత్తిడి పెరుగుతోందన్నారు. వివోఏలకు పని భారం తగ్గించి, తగిన సిబ్బందిని నియమించాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే తమ సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివో ఏలు మల్లేశం, పోచమ్మ, రేష్మ, శశికళ, రిబిక, మమత, తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే సహకారంతో గ్రామం అభివృద్ధి

20 లక్షల నిధులతో పార్మేషన్ రోడ్డు పనులు ప్రారంభం

సర్పంచ్ శశికళ మధుసూదన్

**బషీరాబాద్ మే 31 ప్రజా జ్యోతి :**ఎమ్మెల్యే సహకారంతో ఎక్మాయి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని గ్రామ సర్పంచ్ పి శశికళ మధుసూదన్ అన్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామంలో రూపాయలు 20 లక్షల నిధులతో చేపట్టనున్న ఫార్మేషన్ (పానది) రోడ్డు పనులను ఆదివారం రోజు వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంలో సర్పంచ్ శశికళ మధుసూదన్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ఈ రోడ్డు నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు రోడ్డు పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు గ్రామ అభివృద్ధికి అందరు సహకరించాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కాశప్ప, వార్డ్ మెంబర్ శ్యామ్, గంగాధర్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.







## గ్రామపంచాయతీ కార్యదర్శికి ఘనంగా వీడ్కోలు



**బషీరాబాద్ మే 31 ప్రజా జ్యోతి :**బషీరాబాద్ మండలం పరిధిలోని రెడ్డి ఘనపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా మూడేళ్ల కాలం విధులు నిర్వహించిన నహీముద్దీన్ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పలువురు వీడ్కోలు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వెంకటప్ప, గ్రామ పెద్దలు రామకృష్ణ గౌడ్, బషీరాబాద్ మండల బీసీ సంఘం అధ్యక్షుడు తలారి నరేందర్, పోచప్ప, లక్ష్మప్ప, సైదప్ప,మంగలి సాయిలు, కోట్ల అంజిలప్ప ,కుర్వ వెంకటప్ప,మంత్రి మహిపాల్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కోటబాస్పల్లి సబ్ స్టేషన్ పరిధిలో రెండు గంటల పాటు విద్యుత్ నిలిపివేత

-వివరాలు వెల్లడించిన విద్యుత్ శాఖ ఏడిఈ కే శంకర్

**తాండూరు మే 31 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం కోటబాస్పల్లి గ్రామ శివారులోని 33/11 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం రెండు గంటల పాటు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు తాండూర్ విద్యుత్ శాఖ ఏడిఈ కే శంకర్ ఒక ప్రకటనలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటబాస్ పల్లి సబ్ స్టేషన్ పరిధిలోని రాంపూర్, జిన్గుర్తి తదితర గ్రామాలకు సరఫరా అయ్యే ఏషియన్ బ్రౌన్ 11 కె.వి. ఫీడర్ల కు సంబందించిన మరమ్మత్తు పనులు చేయడం జరుగుతుందని చెప్పారు.ముఖ్యంగా తాండూర్, చించోలి .జాతీయ రహదారిపై (నేషనల్ హైవే ) రోడ్డు వెడల్పు లో భాగంగా విద్యుత్ స్తంభాల మార్పిడి (పోల్ షిఫ్టింగ్ ) పనులు నిర్వహించబడుతున్నందున నేడు సోమవారం 2026 నాడు ఉదయం 07గంటల 30 నిముషాల నుండి 09 గంటల 30 నిముషాలకు సుమారు రెండు గంటల పాటు అంతరాయం ఏర్పడుతున్నందుకు ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు వినియోగదారులు ప్రజాప్రతితులు సహకరించాలని కోరారు.





## మద్యం సేవించి వాహనాలు నడపరాదు .

**కోటపల్లి మే 31(ప్రజా జ్యోతి):** ప్రస్తుతం కాలంలో మద్యం తాగి అదుపు తప్పి ప్రాణాలు కోల్పోతున్న వాహనదారులు ఎందరో ఉన్నారు కావున ఎవ్వరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదు భగవంతుడు మనకు చక్కటి జీవితాన్ని ఇచ్చాడు దానిని సంపూర్ణంగా అనుభవించాలి రోడ్డు మీద వాహనం నడుపుతున్నామంటే ఆచితూచి ముందుకు సాగాలి కొన్ని కొన్ని సందర్భాల్లో మనం ఎంత మంచిగ వెళ్ళినకూడ ఎదురుగా వచ్చే వాహనదారుడు మద్యం సేవించినట్లయితే అది ఎక్కడో ఒకవద్ద సమస్యను తెచ్చిపెడుతుంది కావున మద్యం వద్దు కుటుంబం ముద్దు బయటకు వెళ్ళిన వాహనదారులు మిమ్మల్ని నమ్ముకుని మీ కుటుంబ సభ్యులు వేచి చూస్తుంటారు కావున ఎంత జాగ్రత్తగా వెళ్ళారో అంతే జాగ్రత్తగా ఇంటిని చేరుకోవాలి , మీ సంరక్షణే మా లక్ష్యం అంటూ వాహనదారులకు కొన్ని సూచనలు ఏఎస్సై నరేందర్ , జమిందార్ నర్సింలు , కానిస్టేబుల్ వినోద్ లు వాహనదారులకు తెలిపారు.



## కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న ఆర్ బి ఓఎల్ సిఈఓ

- శ్రీనివాస్ రెడ్డి దంపతులకు ఘన సన్మానం

**తాండూరు మే 29 ప్రజా జ్యోతి:-** తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామ శివారులో కొలువు తీరిన శ్రీ రేణుక ఎల్లమ్మ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్ బి ఓ ఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, సరళ రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పురోహితులచే శ్రీనివాస్ రెడ్డి, సరళ దంపతులకు ప్రత్యేక అర్చన చేయించారు. తదుపరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి దంపతులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆర్.బి. ఓ.ఎల్ సి ఈఓ మాట్లాడుతూ గత నెల రోజులుగా కొనసాగిన రేణుకా ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ఇంత ప్రశాంతంగా జరగడం సంతోషకరమన్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్ రెడ్డి నర్సింలు, సాయిలు, శంషుద్దీన్ తదితరులు ఉన్నారు.





## యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనం

- కుటుంబ సమేతంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్, మే 31 (ప్రజా జ్యోతి):** వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదివారం కుటుంబ సమేతంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఐశ్వర్యం కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే ప్రాంతీయ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తమ వంతు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. దేవాలయంలో జరిగిన దర్శనం అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో కొంతసేపు గడిపారు. ఈ సందర్భంగా అభిమానులు, స్థానిక నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# కోహెడ లో నిర్మిస్తున్న అంతర్జాతీయ సమీకృత మార్కెట్ దేశానికే తలమానికంగా నిలుస్తుంది

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 31(ప్రజాజ్యోతి):** సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా మెరుగైన ప్రమాణాలతో కూడిన మార్కెట్ ను నిర్మించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి కే సురేంద్రమోహన్ అన్నారు.అదివారం ఉదయం కోహెడ మార్కెట్ శంకుస్థాపన నిర్మాణ పనులను రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ ముఖ్య కార్యదర్శి కె. సురేంద్ర మోహన్,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మి బాయి,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి,ఇతర ఉన్నత అధికారులు,పాలకవర్గం సభ్యులు కలిసి పరిశీలించడం జరిగింది.అంతకుముందు రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్ కోహెడ గుట్ట శ్రీశ్రీశ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి తో పాటు అధికారులు సభ ప్రాంగణాన్ని తిరిగి పరిశీలించారు,కొన్ని మార్పు చేర్పులను సూచనలను సంబంధిత అధికారులకు తెలియ చేశారు.అనంతరం జరిగిన



సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కోహెడ లో నిర్మించే మార్కెట్ దేశానికే దిక్సూచిగా మారుతుందని అన్నారు..అంతర్జాతీయ ప్రమాణాలతో కోహెడ పండ్ల మార్కెట్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.రైతులకు వ్యాపారులకు వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా అన్ని సౌకర్యాలతో కూడిన ఏర్పాట్లు ఇట్టి మార్కెట్ లో ఉంటాయని తెలిపారు..గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొనే ఇట్టి శంకుస్థాపన కార్యక్రమం లో వేలాది మంది రైతులు మహిళలు పాల్గొంటారని చెప్పారు.ముఖ్య కార్యదర్శి కె సురేంద్ర మోహన్ మాట్లాడుతూ కోహెడ లో ఏర్పాటు చేయబోతున్న మార్కెట్ ఇంకో 50 సంవత్సరాల అవసరాలకు దోహద పడుతుందని అన్నారు..దేశంలో ఎక్కడా లేని విధంగా ఇట్టి మార్కెట్ లో కొత్త టెక్నాలజీతో పాటు మంచి ప్రమాణాలతో కూడిన మార్కెట్ ను నిర్మిస్తుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మి బాయి,హాకా డైరెక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి,గిడ్డంగుల సంస్థ ఎండి కొర్ర లక్ష్మి,ఆగ్రోస్ ఎండి రాములు, అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు,రవికుమార్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కర చారి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్,సభ్యులు పన్యాల జైపాల్ రెడ్డి,బండి మధుసూదన్ రావు,అంజయ్య,మేకం లక్ష్మి,రఘుపతి రెడ్డి,నవరాజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్లు నెరవేరే వరకు తగ్గేదేలే!

**- 14వ రోజుకు చేరిన వీవోఏల సమ్మె**

**చేవెళ్ల మే 31(ప్రజా జ్యోతి):** తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 14వ రోజుకు చేరుకుంది. మండల మహిళా సమాఖ్య కార్యాలయం ఎదుట కొనసాగుతున్న ఆందోళనలో పాల్గొన్న వీవోఏలు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా వీవోఏ శంకర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. డిమాండ్లు నెరవేరే వరకు సమ్మెను విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళలకు చేరవేయడం, బ్యాంకు రుణాలు, శ్రీనిధి రుణాల సమన్వయం, 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల సర్వే తదితర అనేక బాధ్యతలను నిర్వర్తిస్తున్నప్పటికీ తమ సేవలకు తగిన గుర్తింపు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అందుతున్న స్వల్ప వేతనాలతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందన్నారు. వెంటనే హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనంగా నెలకు రూ.20 వేల చొప్పున ప్రతి వీవోఏ ఖాతాలో జమ



చేయాలని, రూ.20 లక్షల ఆరోగ్య బీమా వర్తింపజేయాలని, అర్హులైన వీవోఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు తాటికొండ కవిత, ప్రధాన కార్యదర్శి ఎ. ప్రమీల, కోశాధికారి రావుల జ్యోతి, మండల సలహాదారులు చంద్రశేఖర్, రమేష్‌తో పాటు స్వప్న, హేమలత, సుమలత, అనిత, అమృత, మంజుల, నిర్మల, సుశీల, మమత, అస్రా బేగం, మాధవి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యే అభివృద్ధికి మార్గం.. గ్రామాలకు తరలండి

**- 40 రోజుల 'గో టూ విలేజ్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**- ఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ**

**చేవెళ్ల మే 31(ప్రజా జ్యోతి):** మాదిగ సమాజ అభ్యున్నతికి విద్యే ప్రధాన ఆయుధమని, విద్యా అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువతను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు చేపట్టనున్న 40 రోజుల 'గో టూ విలేజ్' కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ శ్రేణులు గ్రామాలకు తరలి విద్యా చైతన్యాన్ని విస్తరించాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ మాదిగ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో మాదిగ సమాజం అధిక జనాభా కలిగి




ఉన్నప్పటికీ విద్యా రంగంలో వెనుకబడిన వర్గంగా కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల్లో విద్యపై అవగాహన లేకపోవడం, ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో విద్యార్థులు మధ్యలోనే చదువులు మానేస్తున్నారని పేర్కొన్నారు. విద్య ద్వారానే హక్కులు, అవకాశాలు, అభివృద్ధి సాధ్యమవుతాయని, విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఎస్సీ వర్గీకరణ ఫలాలు భవిష్యత్ తరాలకు అందాలంటే విద్యా, ఉద్యోగ రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల విడుదలైన నివేదికల్లో మాదిగలు విద్యాపరంగా వెనుకబడిన సామాజిక వర్గంగా గుర్తించబడ్డారని పేర్కొంటూ, ఈ నేపథ్యంలో విద్యా ప్రాధాన్యతపై గ్రామాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు, విద్యార్థులను సమావేశపరిచి చదువు అవసరాన్ని వివరించాలని ఎమ్మార్పీఎస్ శ్రేణులకు సూచించారు. జులై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, గ్రామ స్థాయిలో నూతన కమిటీలను ఏర్పాటు చేసి సంస్థను బలోపేతం చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గద్దెదిమ్మెల నిర్మాణం చేపట్టి ఆత్మగౌరవ పతాకాన్ని ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతల్ల శివశంకర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాని భానుప్రసాద్ మాదిగ, శంకర్‌పల్లి మండల అధ్యక్షుడు బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ, గాజులగూడెం వెంకటేష్ మాదిగ, పొట్ట దయాకర్ మాదిగ, టీ.చందు మాదిగ, కొండాపురం మల్లేష్ మాదిగ, ఎర్రవల్లి బిక్షపతి మాదిగ, ఉమ్మెంతల నరసింహులు మాదిగ, గడ్డమీది శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ఎన్. శంకర్ లాల్‌కు ఘన సన్మానం

**. పదవీ విరమణ సందర్భంగా అభినందనలు తెలిపిన ఏసీపీ జి. శంకర్ రాజు**

**బోయిన్ పల్లి, మే 31.(ప్రజా జ్యోతి):** బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహించిన ఎన్. శంకర్ లాల్ పదవీ విరమణ సూపరాన్యుయేషన్ పొందిన సందర్భంగా ఆదివారం ట్రాఫిక్ తిరుమలగిరి డివిజన్ సహాయ పోలీసు కమిషనర్ ఏసీపీ కార్యాలయంలో ఘన సన్మాన





కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్. శంకర్ లాల్‌ను కుటుంబ సభ్యులు, సహోద్యోగుల సమక్షంలో శాలువాతో సత్కరించి అభినందించారు. పోలీసు శాఖలో ఆయన అందించిన సేవలు, విధి నిర్వహణలో ప్రదర్శించిన అంకితభావం, నిజాయితీ, క్రమశిక్షణ ప్రశంసనీయమని పలువురు కొనియాడారు. ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ శాఖకు విశేష సేవలు అందించారని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ తిరుమలగిరి డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు మాట్లాడుతూ, ఎన్. శంకర్ లాల్ తన సుదీర్ఘ సేవా కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు.భవిష్యత్తులో ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా, ప్రశాంతంగా పదవీ విరమణ జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కూడా శాఖకు ఆయన అందించిన విలువైన సేవలను గుర్తు చేసుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

**శేరిలింగంపల్లి,మే 31 (ప్రజాజ్యోతి):** అదివారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మన్ కి బాత్ 134 ఎపిసోడ్ ప్రసారం సికింద్రాబాద్ మహేంద్ర హిల్స్ లోని బిజెపి కార్యాలయం ఎమ్మెల్సీ క్యాంపు ఆఫీస్ లో మన్ కి బాత్ కార్యక్రమం వీక్షించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి దేశ అభివృద్ధికోసం మోదీ మనసులో మాటలను శ్రద్ధాసక్తులతో విన్న ఎమ్మెల్సీ కొమరయ్య మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా దేశ ప్రజలనుద్దేశించి మాట్లాడారు




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగం స్ఫూర్తి దాయకం అన్నారు టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య. ఆదివారం మన్ కీబాత్ 134వ ఎపిసోడ్ ను సికింద్రాబాద్ మహేంద్రహిల్స్ లోని తన క్యాంపు కార్యాలయంలో స్థానిక బీజేపీ శ్రేణులతో కలిసి వీక్షించారు.2014లో ప్రారంభమైనప్పటి నుండి మన్ కీ బాత్ ప్రభుత్వ అత్యంత ప్రముఖ ప్రజా సంబంధాల కార్యక్రమాలలో ఒకటిగా నిలిచిందని గుర్తుచేశారు.ప్రతి నెల చివరి వారంలో ప్రసారమయ్యే ఈ కార్యక్రమంలో వరకు విద్య, ఆవిష్కరణలు,పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతిక వారసత్వం,ఆరోగ్యం, క్షేత్రస్థాయి ఉద్యమాలతో సహా అనేక రకాల అంశాలను ప్రస్తావిస్తున్నారని గుర్తుచేశారు. ఇవాళ ప్రసారమైనా 134 ఎపిసోడ్ లో ప్రధాని నరేంద్ర మోదీ...దేశీయ సీజనల్ ఫ్రూట్ మామిడి ప్రత్యేకతలను గుర్తు చేస్తూ...భారతదేశ క్రీడా ప్రతిభను ప్రశంసిస్తూ,క్రీడాకారులు అద్భుతమైన ప్రదర్శనలు చేసి దేశానికి గర్వకారణంగా నిలిచారన్నారు.వారి కృషి కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ,తర్వాతి తరం క్రీడాకారులకు స్ఫూర్తినిస్తోందని చెప్పడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషాన్నిచ్చిందన్నారు.మల్క కొమరయ్య.

## తాండూర్ లో టిఆర్ఎస్ ను బలోపేతం చేస్తాం

**- టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు యాదయ్య**



**తాండూరు మే 31 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణంలో టిఆర్ఎస్ ( తెలంగాణ రక్షణ సేన ) పార్టీ ని బలోపేతం చేస్తామని తాండూరు పట్టణ ఇన్చార్జి మ్యాతరి యాదయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారురాలు కల్వకుంట్ల కవిత స్థాపించిన టిఆర్ఎస్ ( తెలంగాణ రక్షణ సేన ) పార్టీని రానున్న రోజుల్లో అధికారంలోకి తీసుకు రావడం ఖాయం అని చెప్పారు. తెలంగాణ ఉద్యమకారులు టిఆర్ఎస్ పార్టీలో చేరి పార్టీని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అనంతరం పట్టణములో టిఆర్ఎస్ పార్టీ ( తెలంగాణ రక్షణ సేన ) జెండాను ఆవిష్కరిస్తామని చెప్పారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో కూచిపూడి నృత్య ప్రదర్శన






**ఉప్పల్, మే31, ప్రజా జ్యోతి :** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం గురువు మేఘన శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, జాలరులు కురియగా, జతిస్వరం, ఝుమ్ ఝుమ్ తనన, నాటేర్న కౌతం , రామదాసు కీర్తన, నీలమేఘ శరీర, అన్నమాచార్య కీర్తన మొదలైన అంశాలను కళాకారులూ శ్రీనిధి, అక్షర, మీనాక్షి, భావిక, వరుణ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల 100 మంది టాపర్లకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్




**బోయిన్ పల్లి, మే 31.(ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 100 మంది విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు, ప్రశంసాపత్రాలు అందజేశారు. జె సి ఐ




సికింద్రాబాద్ జూనియర్ ఛాంబర్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మారేడ్‌పల్లి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన 6వ స్కాలస్టిక్ హానర్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అభినందనీయులని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి సికింద్రాబాద్ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఉన్నత చదువులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య అందుతున్నదని పేర్కొన్నారు.అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించిన ఎమ్మెల్యే, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులను ప్రోత్సహించేందుకు జెసిఐ సికింద్రాబాద్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జెసిఐ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో రామ్ రాజ్ షోరూం ప్రారంభం

**.ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీగణేష్**





**బోయిన్ పల్లి, మే 31.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ పరిధిలోని మిలటరీ డెయిరీ ఫామ్ రోడ్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్ రాజ్ షోరూంను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, కొత్తగా వ్యాపార సంస్థను ప్రారంభిస్తున్న నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు, మెరుగైన సేవలు అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలని ఆకాంక్షించారు.వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించి, స్థానిక ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటు అందించాలని సూచించారు.
స్థానిక వ్యాపారాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ షోరూం ప్రారంభం ద్వారా స్థానిక ప్రజలకు నాణ్యమైన వస్త్రాలు అందుబాటులోకి రావడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యాపార ప్రముఖులు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

.తిరుమలగిరి దుర్గా విహార్ కాలనీలో ప్రజలతో ఆత్మీయ సమావేశం





**బోయిన్ పల్లి, మే 31.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని తిరుమలగిరి వార్డు-7 దుర్గా విహార్ కాలనీ పార్క్‌లో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జిమ్‌ను పరిశీలించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. అనంతరం కాలనీ వాసులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రజలు ఓపెన్ జిమ్ సదుపాయాలను వినియోగించుకుని ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పాపారావు, సుధాకర్, అధ్యక్షుడు రవి కుమార్, కార్యదర్శి శెట్టి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నాగినేని సరిత, కాంగ్రెస్ నాయకులు మురళీ ముదిరాజ్, రంగా రవీందర్ గుప్త, జూలియస్, ప్రదీప్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా ఘనంగా అన్నదానం

.శివ పంచాయతన ఆలయంలో ప్రత్యేక పూజలు, సత్యనారాయణ వ్రతం

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జంపన్ ప్రతాప్





**బోయినపల్లి, మే 31 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ 6వ వార్డు పరిధిలోని సీతారాంపురం సాయి బాబా కాలనీలో ఉన్న శివ పంచాయతన నవగ్రహ హనుమాన్ దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు, సత్యనారాయణ స్వామి వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు శివశక్తి సత్యం, సాంబమూర్తి, మహాలక్ష్మి సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు జంపన ప్రతాప్ దాతలు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి అన్నదానాన్ని ప్రారంభించారు. అనంతరం జంపన ప్రతాప్ మాట్లాడుతూ ప్రతి పౌర్ణమి సందర్భంగా దాతల సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు మానవతా విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సాయిబాబా యాదవ్, సభ్యులు విజయరాజ్, ప్రకాష్, శ్రీకాంత్ రెడ్డి, గోవర్ధన్, పాండు, సత్యనారాయణ, కుమార్, విష్ణుచారి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గా బద్దుల శివరాజ్ యాదవ్ నియామకం

– నియామక పత్రాన్ని అందజేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య



**కొత్తూర్ మే 31 (ప్రజా జ్యోతి):** బీసీ సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఫరూఖ్ నగర్ మండలం కిషన్ నగర్ గ్రామానికి చెందిన బద్దుల శివరాజ్ యాదవ్ ను నియమించినట్లు జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియామకమైన బద్దుల శివరాజ్ మాట్లాడుతూ..బీసీ సంక్షేమ సంఘం నియమ నిబంధనలకు లోబడి పని చేస్తానని,బీసీ సంఘాల బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మద్దూరు అశోక్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఇస్నాతి నవీన్ కుమార్,ఇస్నాతి జలేందర్,ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు హన్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లోకి 400 మంది కార్యకర్తలు

– మల్కాజిగిరి ఇంచార్జ్ తోట లక్ష్మీకాంత్ రెడ్డి





**అల్వాల్ మే 31: (ప్రజా జ్యోతి):** అల్వాల్లో వెంకటాపురంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ చేరికల కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన దాదాపు 400 మంది కార్యకర్తలకు మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి పీసీసీ ఉపాధ్యక్షుడు సమీర్ కౌశల్, మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ బలోపేతం అవుతోందని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం ఉంచి పెద్ద సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తూ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు పెద్దపీట వేస్తూ పలు వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని పేర్కొన్నారు.

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తల సేవలను పార్టీ గుర్తిస్తోందని, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో వారి పనితీరు ఆధారంగా అవకాశాలు కల్పించి విజయవంతం చేసే బాధ్యత తనదేనని మైనంపల్లి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో విశేష ఫలితాలు ఇస్తున్నాయని, అవి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై చేరుతున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కోహెడ మార్కెట్ అంతర్జాతీయ ప్రమానులతో నిర్మాణం...

– దేశానికే తలమానికల సమీకృత మార్కెట్ నిర్మాణం

– ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**ఇబ్రహీంపట్నం మే 31 ప్రజాజ్యోతి:** కోహెడలో నిర్మిస్తున్న అంతర్జాతీయ సమీకృత మార్కెట్ దేశానికే తలమానికంగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా మెరుగైన ప్రమాణాలతో కూడిన మార్కెట్ గా ఉండబోతుందని ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. అదివారం కోహెడ మార్కెట్ శంకుస్థాపన నిర్మాణ పనులను రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ ముఖ్య కార్యదర్శి కె సురేంద్ర మోహన్ (IAS), ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మిబాయి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇతర ఉన్నత అధికారులు..పాలకవర్గం సభ్యులు కలిసి పరిశీలించడం జరిగింది. అంతకుముందు రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి కె సురేంద్ర మోహన్ (IAS), కోహెడ గుట్ట శ్రీశ్రీశ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితో పాటు అధికారులు సభ ప్రాంగణాన్ని తిరిగి పరిశీలించారు.. కొన్ని మార్పు చేర్పులను సూచనలను సంబంధిత అధికారులకు తెలియ చేశారు. అనంతరం జరిగిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... కోహెడలో నిర్మించే మార్కెట్ దేశానికే దిక్సూచిగా మారుతుందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కోహెడ పండ్ల మార్కెట్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతులకు వ్యాపారులకు వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా అన్ని సౌకర్యాలతో కూడిన ఏర్పాట్లు మార్కెట్ లో ఉంటాయని తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొనే శంకుస్థాపన కార్యక్రమంలో వేలాది మంది రైతులు మహిళలు పాల్గొంటారని చెప్పారు.

రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ ముఖ్య కార్యదర్శి కె సురేంద్ర మోహన్ మాట్లాడుతూ... కోహెడలో ఏర్పాటు చేయబోతున్న మార్కెట్ 50 సంవత్సరాల అవసరాలకు దోహద పడుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇట్టి మార్కెట్ లో కొత్త టెక్నాలజీతో పాటు మంచి ప్రమాణాలతో కూడిన మార్కెట్ ను నిర్మిస్తుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మి బాయి, హాకా డైరెక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి (xూూ), గిడ్డంగుల సంస్థ ఎండి శ్రీమతి కొర్ర లక్ష్మి, ఆగ్రోస్ ఎండి రాములు, అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు, రవికుమార్ తో పాటు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కర చారి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు పన్యాల జైపాల్ రెడ్డి, బండి మధుసూదన్ రావు, అంజయ్య, మేకం లక్ష్మి, రఘుపతి రెడ్డి, నవరాజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ఉంటేనే హక్కులు సాధించగలం శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్

– గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం సర్వసభ్య సమావేశం






**శేరిలింగంపల్లి,మే 31 (ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి టి ఎన్జీవో కాలనీ లో టీఎన్జీవో ఆత్మీయ భవన్ లో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర అధ్యక్షతన జరిగిన గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం సర్వసభ్య సమావేశమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ సగరులు ఐక్యత చాటితినే హక్కులు సాధిస్తాం అని అన్నారు. బీసీలు ఎదగాలంటే కలిసికట్టుగా పోరాడాలని సూచించారు. సగరులకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమనకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సగర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులుగా ఉన్న సగరుల కోసం సగర ఫెడరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ విడుదల చేసి సగరులను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మోడల రవి సగర మాట్లాడుతూ... గత ఐదు సంవత్సరాలుగా ఉన్న గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం పాలకమండలిని ఈరోజు రద్దయినట్లుగా ప్రకటించడం జరిగినది. తొందర లోనే తేదీని ప్రకటించి గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం ఎన్నికలు జరపాల్సిందిగా రాష్ట్ర సగర సంఘాన్ని కోరడం జరిగినది. ఈ కార్యక్రమ ఏర్పాట్లను చేసిన టీఎన్జీవో సగర సంఘమునకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం గౌరవాధ్యక్షులు హరి కిషన్ సగర,ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యంసగర, గౌరవ సలహాదారులు కే పి రామ్ సాగర్,ఆర్.బి ఆంజనేయులు సగర, భగీరథ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సగర, యాదాద్రి అన్నదాన సత్రం అధ్యక్షులు కే పి రాములు సగర,రాష్ట్ర సగర మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి సగర, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట రాములు సగర,కోశాధికారి దిండి రామస్వామి సగర,గ్రేటర్ హైదరాబాద్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రం శెట్టి సీతారాం సగర,ప్రధాన కార్యదర్శి గౌని సాయికుమార్ సగర,కోశాధికారి వేముల మహేష్ సగర/ టి ఎన్జీవోస్ కాలనీ సగర సంఘం అధ్యక్షులు ఆవుల బాలరాజు సగర, ప్రధాన కార్యదర్శి గౌని చంద్రమౌళి సగర,కోశాధికారి స్వాశాని చంద్రశేఖర సగర,గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతీయ సంఘాలు సభ్యులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలి: కేటీఆర్

. ప్రతిపక్ష నేతలపై కేసులతో వేధింపులు ఆపాలి -- రైతు సమస్యలపై ప్రభుత్వంపై విమర్శలు





**బోయిన్ పల్లి, మే 31.(ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించి పార్టీని మరింత బలోపేతం చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతిపక్ష నాయకులను కేసులతో వేధించడం మానుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. రైతుల కోసం కొత్త డిస్కంలను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక మాధ్యమాల్లో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణలో విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్థవంతమైన పాలన అందించామని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతుల నుంచి వడ్లు కొనుగోలు చేసే పరిస్థితి లేదని, గన్నీ బ్యాగుల కొరత తీవ్రంగా ఉందని ఆరోపించారు. అయితే ఢిల్లీకి డబ్బులు పంపడంలో మాత్రం ప్రభుత్వం బిజీగా ఉందని విమర్శించారు. రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శశాంక్, జక్కుల మహేశ్వర్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పాండు యాదవ్, గజ్జల నాగేష్, టి.ఎన్ శ్రీనివాస్ టీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో పంచవతి కాలనీ & బొబ్బిలి రంగారెడ్డి నగర్.. రూ.30 లక్షల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

– మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్





**అల్వాల్ , మే 31: (ప్రజా జ్యోతి):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్‌లో పంచవతి కాలనీ మరియు బొబ్బిలి రంగారెడ్డి నగర్ కాలనీల అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ శంకుస్థాపన చేశారు. ఈ పనుల ప్రారంభంతో కాలనీవాసులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రోడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలు మరియు స్థానిక సమస్యలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారులు దెబ్బతినడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యలను పూర్తిగా నివారించేందుకు నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టామని, పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ, కాలనీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కృతజ్ఞతలు తెలిపారు. రోడ్ల నిర్మాణంతో తమ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వర్షాకాల ఇబ్బందులు కూడా తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, లడ్డు రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, నవీన్, రాజేందర్, రమేష్, రాము, బబ్లు, దేవా, అలాగే కాలనీ సభ్యులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, బొమ్మ శ్రీనివాస్, అరవింద్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, రాజీవ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జూన్ 2న మహనీయుల జ్ఞాన చైతన్య బస్సుయాత్ర ప్రారంభం

– నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని గ్రామగ్రామాన బస్సు యాత్ర విజయవంతం చెయండి

– బహుజన మేధావులు,అంబేద్కర్ అభిమానులందరూ తరలిరావాలి

– పూలే అంబేద్కర్ జ్ఞాన జాతర రాష్ట్ర అధ్యక్షులు జి.సుధాకర్



**తలకొండపల్లి,మే 31 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామములో ఈనెల 2న మహనీయుల చైతన్య బసుయాత్రను ప్రారంభిస్తున్నాట్లు, బహుజన మేధావులు,అంబేద్కర్ అభిమానులందరూ తరలిరావాలని పూలే అంబేద్కర్ జ్ఞాన జాతర రాష్ట్ర అధ్యక్షులు జి.సుధాకర్ ఉన్నారు.ఆదివారం తలకొండపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మహనీయుల చైతన్య బసుయాత్ర కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భాంగా అయిన మాట్లాడుతూ. ..నాగర్ కర్నూల్ పార్లమంటు పరిధీలోని 46మండల కేంద్రాలతోపాటు సుమారు 1000గ్రామాలలో ఈ యాత్ర నిర్వహిస్తామని ఆయన తెలిపారు.దేశంలోని దళిత బహుజన మహనీయుల చరిత్రలు,రాజ్యాంగంపై అవగాహన,సామాజిక న్యాయం,స్వేచ్ఛ,ఓటు చైతన్యం,తదితర విషయాలపై ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని,ఆయన అన్నారు.ఈ యాత్రతో ప్రజలను చైతన్య పరచడం,కులం,మతంపై పరిపాలన కాకుండా రాజ్యాంగంపై కాపాడే విధంగా ప్రజాస్వామ్య యుతంగా ఉండేందుకు ప్రజలకు తెలియజేసి మేలుకోల్పోతామన్నారు.ఆట,పాటలతో సమావేశాలు సభలు నిర్వహిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి మేధావులు, విద్యావేత్తలు, యువకులు, ప్రజాస్వామిక వాదులు పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,మాజీ ఎంపీటీసీ జోగు రమేష్,కూర్మ సంఘం జిల్లా నాయకుడు వెంకయ్య,శ్రీశైలం తది తరులు పాల్గొన్నారు..

# మినీ చెత్త డంపింగ్ యార్డ్ ని తలపిస్తున్న జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్

– దోమలు,ఈగలు విజృంభిస్తుండడంతో వ్యాధులు ప్రబలుతాయని భయాందోళన చెందుతున్న ప్రజలు

– జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం



**కూకట్ పల్లి, మే 31 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ పరిధిలోని ప్రజలను పారిశుద్ధ్య సమస్య వెంటాడుతోంది. భరించలేని దుర్వాసనతో మురికి కూపంలా తయారైంది. దోమలు దండయాత్రతో జనం అవస్థలు పడుతున్నా అధికారులకు చీమ కుట్టినట్లు అయినా లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఈ ప్రాంతంలోని వ్యర్థాలను పారిశుద్ధ్య అధికారులు ఇంతవరకు తొలగించలేదు. దీంతో వర్షం పడినప్పుడల్లా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు వాపోతున్నారు. ఎన్టీఆర్ నగర్ కాలనీ మజీద్, బెతెల్ గాస్పల్ చర్చ్ దగ్గర బ్లాక్ నెంబర్ 136,143 వీటి మధ్య ఖాళీ స్థలం పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా చెత్తా చెదారంతో నిండిపోయాయి. జిహెచ్ఎంసి అధికారులు చెత్త కుండీలు ఏర్పాటు చేయకపోవడంతో ఇక్కడ ఖాళీ స్థలంలోనే చెత్త వేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతం మినీ చెత్త డంపింగ్ యార్డ్ ని తలపిస్తోంది. పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో కాలనీల్లోని డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. రాత్రి అయితే చాలు దోమల బెడదతో కాలనీవాసులు హడలిపోతున్నారు. చిన్నపిల్లలు, పెద్దవాళ్లు కూడా అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. వీధుల్లోని చెత్తను శుభ్రం చేసే సిబ్బంది కరవయ్యారు. ఎన్టీఆర్ నగర్ మజీద్, బెతెల్ గాస్పల్ చర్చ్ దగ్గర అలాగే బ్లాక్ నెంబర్ 136, 143 మధ్యలోని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసినా అర్జీలు పెట్టుకున్నా ఫలితం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక రాత్రి అయితే చాలు దోమల బెడదతో కాలనీవాసులు హడలిపోతున్నారు. దీనికి తోడు కుక్కలు, పందులు, గేదెలు చెత్తను చిందరవందర చేసేస్తుండడందో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్గంధం రాజ్యమేలుతోంది. దీనికి తోడు దోమలు, ఈగలు విజృంభిస్తుండడంతో అంటువ్యాధులు, జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. రహదారులపైకి చెత్తాచెదారం చేరడంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా కొంతమంది నివాసితులు తమ ఇళ్లలోని చెత్తను ఖాళీ స్థలం ఉన్న బ్లాక్ మధ్యలో వేసేస్తుండడంతో అవి వ్యర్థాలతో పేరుకుపోతున్నాయి.జిహెచ్ఎంసి అధికారులు పర్మినెంట్ పారిశుద్ధ్య కార్మికులతో చెత్త లేకుండా శుభ్రం చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారం కాకపోగా మరింత జఠిలమవుతోందని జయశంకర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు వాపోతున్నారు. జిహెచ్ అధికారులు ప్రజల గోడును ఆలకించి, చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇక్కడి స్థానిక ప్రజలు వేడుకుంటున్నారు.

# జ్ఞాపకాలు ఎప్పుడూ మధురస్మృతులే

ఆద్యంతం అలరించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గురువుల్ని గౌరవించడం గౌరవప్రదం

పూర్వ విద్యార్థుల సందడితో పండగ వాతావరణం

15 ఏళ్ల జ్ఞాపకాలు మననం చేసుకున్న విద్యార్థులు



**యాచారం, మే 31 (ప్రజాజ్యోతి):** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం అలరించింది. నందివనపర్తి జడ్పీ హై స్కూల్ కు చెందిన 2010--2011 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం డిఎస్ఆర్ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఒకే వేదికపై 15 ఏళ్ల అనంతరం కలిసిన వారందరి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఆత్మీయ సమ్మేళనంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. జ్ఞాపకాలు ఎప్పుడూ మధురస్మృతులేనని వారంతా చెప్పారు. వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడి ఇలా ఒకే చోట కలిసి జ్ఞాపకాలు నెమరు వేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. గురువుల్ని సన్మానించే సంస్కృతి అనాదిగా వస్తుందని గురువుల్ని గౌరవించడం గౌరవ ప్రదమని చెప్పారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల్ని సన్మానించారు. విద్యార్థి దశలోనే అన్ని అనుభవాలు అనుభూతులు కలుగుతాయని టీచర్లు చెప్పారు. టీచర్లనే కాదు నేడు సమాజంలో తల్లిదండ్రులను విస్మరిస్తున్నారని వారిని ప్రేమ, అభిమానంతో గౌరవించి చేయూతనివ్వాలన్నారు. వీలైనంతగా సమాజ చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని గురువులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పూర్వ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ




**హైదరాబాద్, మే 31 (ప్రజా జ్యోతి) :** పొగాకు త్రాగడం, పొగాకు ఉత్పత్తులను సేవించడం వల్ల ఆరోగ్య, ఆర్థిక, సామాజిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో కోటీలోని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రూపొందించిన వాల్ పోస్టర్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పన్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ ప్రేమ్ చంద్ జైన్ తోకలసి ఆయన ఆవిష్కరించారు. గత 40 ఏళ్లుగా పొగాకు వాడటం వల్ల వచ్చే కార్యక్రమాలు నిర్వహించి ఇటీవల రిటైర్డ్ అయిన కమిటీ హెల్త్ ఆఫీసర్ కె.రవీందర్ ను డా.రవీందర్ నాయక్ ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఎం.ఎన్.జే ఇన్స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ రిటైర్డ్ రేడియో గ్రాఫర్ వి.విద్యాసాగర్, కోఆర్డినేటర్లు బిచుకారి సూర్య, జి.వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాడారం వినయ్ కుమార్ దంపతులకు సిల్వర్ జూబ్లీ వివాహ శుభాకాంక్షలు తెలిపిన కర్క నాగరాజు



**కూకట్ పల్లి, మే 31 (ప్రజా జ్యోతి) :** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్ దంపతుల 25 ఇయర్స్ సిల్వర్ జూబ్లీ వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జూబ్లిహిల్స్ పెద్దమ్మగుడి లో జరిగిన కార్యక్రమానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్కనాగరాజు ఆధ్వర్యంలో వారిరువురికి శాలువాతో సత్కరించి గౌతమబుద్ధుడు, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ ఫోటో ప్రతిమను వారికి ఇచ్చి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ జూబ్లిహిల్స్ పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం తో ఇలాంటి వివాహ వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాపన్ పల్లి ప్రమోద్ కుమార్, ప్రభుదాస్, అప్పలరాజు, గ్రేటర్ ఉపాధ్యక్షుడు శాతిరి వినయ్ కుమార్, ఖైరతాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కరాటే సాధనతో ఆత్మరక్షణ

రంగాపూర్ సర్పంచ్ గోవు అంజమ్మ కుమారుడు రవి

బోధి వర్మ కుంపు అకాడమీ మాస్టర్ క్రోళ్ల నరసింహా ఆధ్వర్యంలో బెల్టులు అందజేత





**కొత్తూర్ మే 31 (ప్రజా జ్యోతి):** కరాటే సాధనతో ఆత్మరక్షణ, ఆత్మ విశ్వాసం పెరుగుతుందని రంగాపూర్ సర్పంచ్ గోవు అంజమ్మ కుమారుడు రవి అన్నారు. ఆదివారం నందిగామ మండలంలోని రంగాపూర్ లో బోధి వర్మ కుంపు అకాడమీ గ్రాండ్ మాస్టర్ క్రోల నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రంగాపూర్ సర్పంచ్ గోవు అంజమ్మ కుమారుడు రవి,ఉప సర్పంచ్ బసవయ్య హాజరై విద్యార్థులకు కరాటే ప్రతిభ పోటీలను నిర్వహించారు.పోటీల్లో దినేష్, శ్రీ చందన,వరుణ్ సాయి,చాణిక్య బ్లాక్ బెల్ట్ అందుకున్నారు. అలాగే దివ్యకు బ్రౌన్ బెల్ట్, హరినాథ్ రెడ్డి హరి శంకర్ వరప్రసాద్ కు పర్పుల్ బెల్ట్, అజయ్,స్వామియా,కార్తీక్ లకు హనీ బెల్టులు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ..ముఖ్యంగా బాలికలు కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అవినాష్,రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆకుల జ్ఞానేశ్వర్, మాజీ వార్డ్ సభ్యుడు చంద్రయ్య, ఆకుల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## జీర్ణకోశ క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి విశేష స్పందన

– వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**చేవెళ్ల మే 31(ప్రజా జ్యోతి):** కిమ్స్ ఫౌండేషన్, టీం విమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పామేనా శివారులోని సంస్కృతి పాఠశాలలో ఉచిత జీర్ణకోశ క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీర్ణకోశ సంబంధిత వ్యాధులతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్యుల సూచనలు అందించారు. టీం విమలాకర్ ఫౌండేషన్ ప్రతినిధి విమలాకర్ రెడ్డి మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రాణాంతక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, పెద్ద సంఖ్యలో ప్రజలు వైద్య సేవలను వినియోగించుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్కృతి స్కూల్ డైరెక్టర్ శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ రెహానా, మున్సిపల్ కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, సుచిత బలవంత రెడ్డి, సర్పంచి మనీలా నరహరి రెడ్డి, వైద్య బృందం సభ్యులు, ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలి

– ప్రభుత్వంపై ఘాటు విమర్శలు గుప్పించిన బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ కొత్తూరు మండల అధ్యక్షుడు బిచ్చ నాయక్



**కొత్తూర్ మే 31 (ప్రజా జ్యోతి):** కొత్తూరు మండలంలోని సిద్ధాపూర్ గ్రామపంచాయతీ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన రోజు రోజుకి వేడెక్కుతుంది.మండలంలోని కొడిచెర్ల తండా నుండి డిప్యూటీ సర్పంచ్ స్వప్న రామదాసు నాయక్ ఆధ్వర్యంలో యువకులు,ప్రజలు భారీగా పాల్గొని ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కొత్తూరు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బిచ్చా నాయక్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు గుప్పించారు.జవహర్ నగర్ లో ఉన్న డంపింగ్ యార్డ్ ని సిద్ధాపూర్ గ్రామానికి తరలించడం ఎంతవరకు సమంజసమని డంపింగ్ యార్డ్ తరలించడం వల్ల చుట్టుపక్కల గ్రామాలు పచ్చని పంట పొలాలు కాలుష్యాల బారిన పడి నాశనమైతాయని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోకపోతే ఆందోళన తీవ్ర చేస్తామని హెచ్చరించారు.పలు రాజకీయ పార్టీలు కమిటీలుగా ఏర్పడి ఏం చేస్తున్నాయని బయటికి వచ్చి ఆందోళనలు చేపట్టి ప్రతిపాదనను వెనక్కి తిప్పికొట్టేలా చేయాలి కానీ ఏసీలు ఫ్యాన్లు పెట్టుకొని నిద్రపోతే యెలాంటి ఉపయోగం ఉండదని అన్నారు."డంపింగ్ యార్డ్ హఠావో సిద్ధాపూర్ బచావో" అనే నినాదంతో భారీ స్థాయిలో రేపటి రోజున రెండు వేల మందితో ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కోడిచెర్ల తండ గ్రామ ప్రజలు మరియు యువకులు వివిధ వార్డు సభ్యులు తదితరులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## లమిరియాల ప్రీతం ఆధ్వర్యంలో కుట్టు మిషన్ లు అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

–పేద మహిళా సోదరీమణులకు కుట్టుమిషన్లు అందజేయడం అభినందనీయం ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి,మే 31 (ప్రజాజ్యోతి):** చందానగర్ డివిజన్ కి చెందిన సీనియర్ నాయకులు మిరియాల ప్రీతమ్ ఆధ్వర్యంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ నివాసంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్,నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముగ్గురు మహిళ సోదరిమనులకు కుట్టుమిషన్లను అందచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.... సీనియర్ నాయకులు ప్రీతమ్ ఆధ్వర్యంలో పేద మహిళ సోదరిమణులకు కుట్టుమిషన్లను అందచేయడం అభినదించదగ్గ విషయం అని, పేద వారికి అండగా నిలబడటం గొప్ప విషయం అని పిఏసి చైర్మన్ గాంధీ కొనియాడారు.కుట్టుమిషన్ల ను సద్వినియోగం చేసుకోవాలని పేద మహిళ ల కుటుంబాల పోషణ కు ఎంతగానో ఉపయోగపడుతాయి అని,కొండంత అండగా ఉంటుంది అని,మహిళలు ఆర్థికంగా ఎదగడానికి వాళ్ల కుటుంబాలకు ఆసరాగా నిలబడానికి వాళ్ల కాళ్లపై నిలబడానికి ఆర్థిక స్వాలంభన కొరకై కుట్టు మిషన్లు ఎంతగానో తోడ్పడతాయి అని,మహిళల జీవితాలలో వెలుగులు నింపుతాం అని,మహిళ సాధికారికథకు కృషి చేస్తానని, మహిళ సోదరీమణులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు మిరియాల రాఘవ రావు, మిరియాల ప్రీతమ్,నాయి నేనీ చంద్రకాంత్ రావు,రజిని,కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ రేట్ల పెంపుతో బిల్డర్లకు భారంగా మారిన నిర్మాణ రంగం





**అల్వాల్, మే 31: (ప్రజా జ్యోతి):** అల్వాల్ సర్కిల్‌లో శ్రీ వెంకటేశ్వర బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిల్డర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అల్వాల్ పరిధికి చెందిన పలువురు బిల్డర్లు, మేస్త్రీలు, అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిల్డర్లు మాట్లాడుతూ ఇటీవల సెంట్రింగ్ కాంట్రాక్టర్లు ఏకపక్షంగా రేట్లు పెంచడం వల్ల నిర్మాణ రంగంపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రియల్ ఎస్టేట్ రంగం మందగమనంలో ఉండగా, నిర్మాణ సామగ్రి ధరలు, కార్మిక వ్యయాలు పెరిగిపోవడంతో వ్యాపారాలు నిర్వహించడం కష్టంగా మారిందన్నారు. సెంట్రింగ్ రేట్ల పెంపు తమకు గిట్టుబాటు కావడం లేదని, పెరిగిన వ్యయాన్ని ఇంటి యజమానులపై మోపాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. దీంతో సాధారణ ప్రజలపై కూడా అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉందన్నారు. ఈ అంశంపై మేస్త్రీలు, సెంట్రింగ్ కాంట్రాక్టర్లతో మరో వారం రోజుల పాటు చర్చలు జరిపి తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. అప్పటి వరకు నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వం, సంబంధిత వర్గాలు జోక్యం చేసుకుని నిర్మాణ రంగ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, వెంకట్రావు, నరసింహారావు, ప్రసాద్, మాల్యాద్రి, గోపాల్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అందరూ కదలిరండి కలసికట్టుగా పోరాడుదాం

ప్రజలకు జేఏసి కమిటీ చైర్మన్ అంబటి ప్రభాకర్ పిలుపు

నేడు ఉదయం 7:30 గంటలకు జేఏసీ ప్రజా చైతన్య యాత్ర ప్రారంభం

ఉదయం చింతగట్టు తండా, పులిచెర్ల కుంట తండా,ఏనుగు మడుగు తండా,సాయంత్రం సిద్ధాపూర్ లో సమావేశం

మంగళవారం సాయంత్రం ఎస్బి పల్లిలో

బుధవారం ఉదయం కోడిచేర్ల, కొడిచర్ల తండాలో

గురువారం ఉదయం ఇన్ముల‌నర్వ గ్రామంలో జరగనున్న జేఏసీ ప్రజా చైతన్య సమావేశాలు



**కొత్తూర్ మే 31 (ప్రజా జ్యోతి):** సిద్ధాపూర్ ప్రాంతంలో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నుండి నాలుగు రోజుల పాటు 'ప్రజా చైతన్య యాత్ర' నిర్వహించనున్నారు. సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ స్థలం వద్ద ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల స్థానికంగా తలెత్తే పర్యావరణ, ఆరోగ్య సమస్యలు, పొంచి ఉన్న ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్ తెలిపారు.ఈ యాత్ర షెడ్యూల్ వివరాలను ఆయన వెల్లడించారు. సోమవారం నుండి గురువారం వరకు జేఏసీ ప్రజా చైతన్య యాత్ర సమావేశాలు సాగుతాయని వివరించారు.డంపింగ్ యార్డ్ వస్తే సమీప గ్రామాలు, తండాల ప్రజల జీవనం దుర్భరంగా మారి..భూగర్భ జలాలు కలుషితమై ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది.అధికారులు ఈ ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ, తమ ప్రాంత భవిష్యత్తును కాపాడుకునేందుకు ఆయా గ్రామాల, తండాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ చైతన్య యాత్రను విజయవంతం చేయాలని జేఏసీ పిలుపునిచ్చింది.

## దేశానికి ఆత్మ హిందూ ధర్మం -- హిందూ సమాజ ఐక్యతతోనే దేశాభివృద్ధి: యోగేష్ ప్రభు స్వామి







**బోయినపల్లి, మే 31(ప్రజా జ్యోతి):** దేశానికి ఆత్మ హిందూ ధర్మమని, హిందూ సంస్కృతి మరియు హిందూ సమాజమే భారతదేశానికి బలమైన పునాది అని ఆధ్యాత్మిక వేత్త, భాగ్యనగర్ ఛత్రపతి శివాజీ యూసేన అధ్యక్షుడు యోగేష్ ప్రభు స్వామి పేర్కొన్నారు. దేశాన్ని విశ్వగురు స్థానంలో నిలబెట్టడం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) లక్ష్యమని ఆయన అన్నారు.ఆదివారం బోయినపల్లి జయనగర్ కాలనీ చౌరస్తాలో బోయినపల్లి హిందూ సమ్మేళనం నిర్వాహక సమితి ఆధ్వర్యంలో హిందువుల ఐక్యత కోసం నిర్వహించిన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి హిందూ వాహిని రాష్ట్ర నాయకుడు ముడుపు యాదా రెడ్డి, సేవికా సమితి సభ్యురాలు ముడికొండ సుష్మ గౌరవ అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా యోగేష్ ప్రభు స్వామి మాట్లాడుతూ దేశ ప్రగతికి సత్యం, ధర్మం వంటి విలువలను ఆచరించడం అత్యంత అవసరమని అన్నారు.పంచ పరివర్తనల ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని పేర్కొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణతో పాటు సమాజంలో ఐక్యతను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. స్థానికంగా హిందూ సమాజానికి చెందిన వ్యాపారులను ప్రోత్సహించడం ద్వారా ఆర్థికంగా కూడా సమాజం బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు.హిందూ వాహిని రాష్ట్ర నాయకుడు ముడుపు యాదా రెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో నాగరాజు, బండి శ్రీనివాస్, బట్టు శంకర్, అల్లూరి వెంకటేష్, కొండల్, రాయల కుమార్, ఓం ప్రకాష్‌తో పాటు మహిళలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీ సభ్యత్వ నమోదుపై కీలకంగా పనిచేయాలి

– బిఆర్ఎస్ బలోపేతానికి ప్రతీ కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలి

– విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో రాగిడి లక్ష్మారెడ్డి





**మేడ్చల్, మే 31 (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తి నిబద్ధతతో పనిచేయాలని మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. మేడ్చల్ లోని ఓ కన్వెన్షన్ హాల్లో ఆదివారం మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని రాగిడి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలన్నారు. పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణను మరింత పెంచేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు. రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోసించిన ఉద్యమ కారులను పార్టీ ఎప్పటికి మరిచిపోదని, వారిని గుండెల్లో పెట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎల్లంపేట్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీదేవి రవి నాయక్, మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మాజీ వైస్ ఎంపిపి వెంకటేష్, మేడ్చల్ జిల్లా బి ఆర్ టి యు అధ్యక్షులు సంబు ప్రభాకర్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమ కారులు తదితరులు పాల్గొన్నారు.

## స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ' ఏర్పాటుతో ఆధ్యాత్మిక కేంద్రంగా మారిన రంగారెడ్డిజిల్లా

దేవనాథ రామానుజ జీయర్ స్వామి..



**ఇబ్రహీంపట్నం మే 31 ప్రజాజ్యోతి:** రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ పరిధిలో అత్యాధునిక వసతులతో నూతనంగా నిర్మించిన 'సుధర్మ విల్లాస్' లాంచింగ్ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామిజీ చేతుల మీదుగా విల్లాస్ బ్రోచర్‌ను ఆవిష్కరించి, వెంచర్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజ్యశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామిజీ మాట్లాడుతూ... హైదరాబాద్, సికింద్రాబాద్‌తో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలకే కాకుండా, దేశ విదేశాల నుండి వచ్చే వారు కూడా, రంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాలలో స్థిరపడటానికి ప్రస్తుతం చాలామంది ఆసక్తి చూపుతున్నారని ఆయన అన్నారు. అందుకు తగ్గట్టుగానే భాగ్యనగర పరిసరాల్లో అత్యుత్తమ, సౌకర్యవంతమైన వసతులు అందుబాటులోకి వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో సామాజిక సమతా భావనకు ప్రతీక అయినటువంటి శ్రీ చిన్నజీయర్ స్వామివారి 'స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ' (సమతా మూర్తి కేంద్రం) ఏర్పాటైనప్పటి నుండి, ఈ ప్రాంతమంతా ఒక గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా విరజిల్లుతోందని స్వామీజీ కొనియాడారు. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ శరవేగంగా విస్తరిస్తున్న తరుణంలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోందని, ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ ప్రాంతంలో "సుధర్మ గ్రూప్" ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న లగ్జరీ ట్రిప్లెక్స్ విల్లా ప్రాజెక్ట్‌ను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఇక్కడ అన్ని రకాల అత్యాధునిక వసతులతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో 'సుధర్మ విల్లాస్'ను నిర్మించడం అభినందనీయమన్నారు. ప్రకృతి ఒడిలో, ప్రశాంత వాతావరణంలో వెలిసిన ఈ విల్లాస్ సదుపాయాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, నిత్య జీవితంలో ధర్మ మార్గంలో నడవాలని ఈ సందర్భంగా స్వామీజీ పిలుపునిచ్చారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి.. ముగ్గురు అరెస్ట్



**చేవెళ్ల, మే 31(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలంలోని కందవాడ గ్రామ శివారులోని లోద్ది తండా వద్ద పేకాట ఆడుతున్న ముగ్గురిని పోలీసులు పట్టుకున్నారు. చేవెళ్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది శుక్రవారం రాత్రి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పేకాట ఆడుతూ కనిపించిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. పాల్గుట్ట గ్రామానికి చెందిన మంగలి వెంకటేష్ (34), కందవాడ గ్రామానికి చెందిన బండ యాదవ్ (45), కావలి మహిపాల్ (36) డబ్బులు పెట్టుకుని పేకాట ఆడుతున్నారు. వీరిని తనిఖీ చేయగా రూ.2,020 నగదు, మూడు స్మార్ట్ మొబైల్ ఫోన్లు, రెండు పేకముక్కల కట్టలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే వారి మొబైల్ ఫోన్లను పరిశీలించగా వివిధ బ్యాంకు ఖాతాల్లో మొత్తం రూ.26,240 నగదు ఉన్నట్లు గుర్తించారు. ఘటన స్థలంలో ఒక హ్యుందాయ్ క్రెటా కారు, రెండు ద్విచక్ర వాహనాలు కూడా లభ్యమయ్యాయి. అయితే బ్యాంకు ఖాతాల్లోని నగదు, వాహనాలు పేకాట వ్యవహారానికి సంబంధించినవా కాదా అనే విషయాన్ని దర్యాప్తులో నిర్ధారించాల్సి ఉండటంతో వాటిని ప్రస్తుతానికి స్వాధీనం చేసుకోలేదని పోలీసులు తెలిపారు. నిందితులను, స్వాధీనం చేసుకున్న వస్తువులను చేవెళ్ల పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ వెల్లడించారు.

## కీబోర్డు ప్రదర్శనలో గిన్నిస్ రికార్డు

– ప్రతిభ చాటిన స్వప్న, కేజీయ, షీబా కరుణశ్రీ




**యాచారం, మే 31 (ప్రజాజ్యోతి):** ఒకే కుటుంబానికి చెందిన చిందం స్వప్న, కేజీయ, షీబా కరుణశ్రీ సంగీత రంగంలో అరుదైన ప్రతిభను చాటుతూ జీనియస్ వరల్డ్ రికార్డ్‌లో చోటు సంపాదించారు. హైదరాబాదులో నిర్వహించిన భారీ సంగీత ప్రదర్శన. దేశాలకు చెందిన సంగీత కళాకారులు 2000 మంది భాగస్వామ్యం కావడం ఈ బహుత్కర కార్యక్రమంలో ప్రపంచ రికార్డులో చోటు సంపాదించింది. వీరి ముగ్గురు ఈ సంగీత కార్యక్రమంలో ప్రతిభచాటగా ఇంటర్నేషనల్ మ్యూజిక్ స్కూల్ అధినేత అగస్టీన్ దండంగి చేతులు మీదుగా వరల్డ్ రికార్డ్ ప్రతిభాపత్రాన్ని అందుకున్నారు. గురువారం హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ చిన్న వయసులోనే అద్భుత మైనటువంటి ప్రతిభతో సాగుతున్న మీరు ముగ్గురిని ఉపాధ్యాయులు గ్రామస్తులు నాయకులు ప్రేమ కురిపిస్తూ రాబోయే కాలంలో గొప్ప స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు

## ఎల్‌బీ నగర్ కాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం: ముద్దం నర్సింహ యాదవ్



**బోయినపల్లి, మే 31 (ప్రజా జ్యోతి):** ఎల్‌బీ నగర్ కాలనీ ప్రజల భద్రత, సంక్షేమం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఓల్డ్ బోయినపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ హామీ ఇచ్చారు. ఎల్‌బీ నగర్ కాలనీ వాసులు తమ కాలనీలో భద్రతా పరంగా సీసీ కెమెరాల ఏర్పాటు, వివిధ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ ముద్దం నర్సింహ యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను ఓపికగా విన్న ముద్దం నర్సింహ యాదవ్, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల భద్రత, సంక్షేమం, కాలనీ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హామీల అమలులో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ జీతాల్లో కోత


– ప్రభుత్వ ఉద్యోగుల జీతాలను కోతకు విధించడం విడ్డూరం

– ఖండించిన ఎస్.జీ.టి.యు రాష్ట్ర సహ ప్రధాన కార్యదర్శి పండుగ అంజయ్య



**తలకొండపల్లి,మే,31 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఉద్యోగుల జీతాలను కోతకు విధించడం విడ్డూరంగా ఉందని,రాష్ట్రంలో ఆర్థిక శాఖ అత్యుత్సాహంతో 100రోజుల్లో 6వేల కోట్ల రూపాయలు ఉపాధ్యాయుల జీతాల నుండి సర్దుబాటు చేస్తూ కోతకు విధించడం పట్ల ఎస్జీటీయూ తీవ్రస్థాయిలో మండిపడ్డది. ఈ సందర్భంగా ఆదివారం ఎస్జీటీయూ రాష్ట్ర సహ ప్రధాన కార్యదర్శి పండుగ అంజయ్య మాట్లాడుతూ....హామీలు ప్రభుత్వానివి ఆర్థిక సర్దుబాటు ప్రభుత్వ ఉద్యోగుల జీతాల నుండి కోతకు విధించడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం విధివిధానాలు ఖరారు చేయకుండా,హాస్పిటల్స్ తో ఒప్పందం కుదిరించకుండా,ప్యాకేజీ రేట్లు నిర్ణయించకుండా,డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వకుండా,ఈహెచ్ఎస్ చందా 1.5% మినహాయింపు పై జీ.వో కూడా ఇవ్వలేదని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆర్థిక శాఖ అత్యుత్సాహంతో ఈహెచ్ఎస్ చందా పేరిట ఉద్యోగుల మే నెల వేతనాల్లో 1.5% కోత విధించడానికి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయం పట్ల విధివిధానాల గురించి ప్రశ్నించగా ఆరోగ్య శాఖ ఇస్తుందని ఆర్థిక శాఖ అధికారులు సమాధానం చెప్పడం విధివిధానాలు ప్రకటించకుండానే వేతనాల్లో కోత ఎలా పెడతారని ఎస్జీటీయూ తీవ్ర స్థాయిలో ప్రశ్నించడం జరిగిందన్నారు. ఉద్యోగులు,పెన్షనర్ల కుటుంబ సభ్యుల వివరాలు ఐఎఫ్ఎంఐఎస్ సైట్ లో నేటి వరకు నమోదు చేయలేదన్నారు. గడువు విధించి,గత శనివారం వరకు వెబ్ సైట్ లో మార్పులు చేస్తూనే ఉన్నారన్నారు. ఉద్యోగుల వివరాలు పూర్తిగా తీసుకో లేదని తెలిపారు. పాత నిబంధనల ప్రకారం భార్యాభర్తలు ఉద్యోగులైతే ఒక్కరే చందా చెల్లించాలని ఉండేదన్నారు. ఇప్పుడు ఇద్దరి నుంచి మినహాయించారని,ఆధారిత కుటుంబ సభ్యులపై స్పష్టత రానే లేదని తెలిపారు. ఉద్యోగుల,పెన్షనర్ల ఆరోగ్య సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు. కానీ కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం ఖరీదైన సమయంలో ఉద్యోగులు కూడా కొంత భరించాలని ప్రభుత్వం కోరినప్పుడు సంఘాలు అంగీకరించాయని గుర్తు చేశారు. అయినా వేతనంలో 1.5% కోత నిర్ణయం పట్ల ఉద్యోగులు,పెన్షనర్లు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారని కొనియాడారు. వారిలో ఉన్న సందేహాలను తొలగించి ఆరోగ్య పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాల్సిన సమయంలో తగిన చర్యలు తీసుకోకుండా ఇంత హడావుడిగా వేతనాల్లో కోత విధించడం ఉద్యోగుల్లో పలు అనుమానాలకు తావిస్తున్నదని వారు పేర్కొన్నారు. తక్షణమే ఆరోగ్య కార్డును ఉద్యోగ ఉపాధ్యాయులకు అందిస్తూ వాటికి సంబందించిన హాస్పిటల్ ల పూర్తి వివరాలు తెలియ జేయకుండా హడావిడిగా జీతాలలో కోత విధించడం అధికారుల అత్యుత్సాహమేనని వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు మరియు ఆర్థిక మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిలు వెంటనే జోక్యం చేసుకొని వేతనాల్లో కోతలు నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్థిక శాఖ తీసుకున్న ఏకపక్ష నియంతృత్వ నిర్ణయాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలవుతుందని ఎస్జిటియు రాష్ట్ర సహ ప్రధాన కార్యదర్శి పండుగ అంజయ్య హెచ్చరించారు.

## హయత్ నగర్ డిప్యూటీ కమిషనర్ గా స్వామి.



**రంగారెడ్డి మే 31 ( ప్రజా జ్యోతి):** హయత్ నగర్ డిప్యూటీ కమిషనర్ గా స్వామి శనివారము బాధ్యతలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా ఎల్లంపేట నుండి హయత్ నగర్ కు వచ్చారు.

# మల్లారెడ్డి కాలనీలో అభివృద్ధి పనులపై తుడిమెళ్ల మల్లికార్జున్ సమీక్ష

– ట్రాఫిక్ రద్దీ నివారణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలపై చర్చ





**అల్వాల్ మే 31 ప్రజా జ్యోతి:** కౌకూర్ పరిధిలోని మల్లారెడ్డి కాలనీలో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మల్కాజిగిరి నియోజకవర్గ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక నాయకులు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. కాలనీలో చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా ఉండాలని సూచిస్తూ నిర్మాణ పనుల నాణ్యత, రోడ్డు విస్తరణ, వర్షపు నీటి పారుదల వ్యవస్థలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎంసీ యాప్రాల్ డివిజన్ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన మల్లికార్జున్, పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా జరుగుతున్నాయా అనే అంశాన్ని పరిశీలించారు. ముఖ్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రోడ్లపై నీరు నిల్వ కాకుండా సరైన స్లోపులు ఏర్పాటు చేయాలని, వర్షపు నీరు వేగంగా పారిపోయేలా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. కాలనీలో జనాభా పెరుగుదలతో పాటు వాహనాల రద్దీ కూడా రోజురోజుకు అధికమవుతోందని పేర్కొన్న మల్లికార్జున్, ప్రధాన ప్రవేశ రహదారిని విస్తరించడం అత్యవసరమని అభిప్రాయపడ్డారు. రోడ్డు వెడల్పు పెంచడం ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు ప్రజల రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారుతాయని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను కోరారు.

అనంతరం డీఈ పద్మలత, ఏఈ సత్యలక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌లతో కలిసి కౌకూర్ బస్ స్టాప్ నుంచి భారత్‌నగర్ వరకు ఉన్న ప్రధాన రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ రద్దీకి కారణమవుతున్న అంశాలను గుర్తించి వాటి పరిష్కారంపై చర్చించారు. రహదారి విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాల స్థాన మార్పు, ప్రస్తుతం ఉన్న ఓపెన్ నాలాను ఆర్‌సీసీ పైప్‌లైన్ లేదా బాక్స్ డ్రెయిన్‌గా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించారు.

ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ మరియు వర్షపు నీటి పారుదల వ్యవస్థలను సమన్వయం చేస్తూ సమగ్ర ప్రణాళిక రూపొందించాలని మల్లికార్జున్ అధికారులను కోరారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే సాంకేతిక నివేదిక సిద్ధం చేసి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ, "ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, రాబోయే సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు చేపట్టాలి. రోడ్లు, డ్రైనేజీలు, ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాలపై సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళితే కాలనీ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుంది" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యాప్రాల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శివరాజ్, రాజ్‌కుమార్, కాలనీ ప్రతినిధులు నవీన్, సామల మాధవ్ రెడ్డి, ధర్మారెడ్డి, శంకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రూపేష్, అరవింద్ రెడ్డి, సామల వెంకటమ్మ, ఎ. స్మిత్ర, విజయలక్ష్మి, కృష్ణవేణి, ప్రసన్న కుమారి, రామాదేవి తదితరులు పాల్గొన్నారు. వారు కాలనీలోని వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు అభివృద్ధి పనులపై తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు.

స్థానిక ప్రజలు కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, రోడ్డు విస్తరణ, డ్రైనేజీ అభివృద్ధి వంటి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం వల్ల మల్లారెడ్డి కాలనీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి

– రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

– అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి.



**ఇబ్రహీంపట్నం మే 31 ప్రజా జ్యోతి:** రైతులు విక్రయిస్తున్న ధాన్యానికి సంబంధించి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, కేంద్రాల వద్ద ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలోని నోముల డీసీఎంఎస్ (ఐజమీా) ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించిన ఆయన, రైతుల వారీగా నిర్వహించాల్సిన రిజిస్టర్‌లు మరియు తేమ శాతం (మాయిశ్చర్) రిజిస్టర్‌లు సక్రమంగా నిర్వహించడం లేదని గుర్తించి పీపీసీ ఇన్‌ఛార్జిని తీవ్రంగా హెచ్చరించారు. అన్ని రికార్డులను వెంటనే నవీకరించి పూర్తి వివరాలతో నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం కొనుగోలు చేసిన ధాన్యం రవాణా ప్రక్రియపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్, రవాణాలో ఎలాంటి జాప్యం జరగకుండా తగిన సంఖ్యలో వాహనాలను అందుబాటులో ఉంచాలని రవాణా కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. వాహనాల కొరత కారణంగా రైతులకు ఇబ్బందులు తలెత్తితే సంబంధిత కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బ్లాక్‌లిస్ట్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన టార్పాలిన్‌లను వ్యవసాయ మార్కెట్ కమిటీల (ూవీజ) నుంచి వెంటనే సమకూర్చుకుని ధాన్యాన్ని భద్రపరచాలని పీపీసీ ఇన్‌ఛార్జికి ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... "ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోము. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలి. ప్రతి కేంద్రంలో రికార్డుల నిర్వహణ పారదర్శకంగా, నవీకరించిన విధంగా ఉండాలి" అని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో జిల్లా పౌర సరఫరాల అధికారి (ఐజూూ) వనజాత, డీఎం సివిల్ సప్లయ్స్ హరీష్, ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత్ రెడ్డి, నోముల తహసీల్దార్ తదితర అధికారులు అదనపు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## మన స్ట్రీట్ ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన ముద్దం నర్సింహ యాదవ్

.యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి





**బోయిన్ పల్లి, మే 31(ప్రజా జ్యోతి):** కూకట్‌పల్లిలో మహేష్, రాజేష్‌లు నూతనంగా ఏర్పాటు చేసిన మన స్ట్రీట్ ఫుడ్ కోర్ట్ ను ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా పారిశ్రామికవేత్తలుగా మారి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టిస్తూ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. కొత్త వ్యాపారాలను ప్రారంభించడం ద్వారా ఇతరులకు కూడా ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు రుచికరమైన, పరిశుభ్రమైన మరియు నాణ్యత కలిగిన ఆహారాన్ని అందించి వినియోగదారుల విశ్వాసాన్ని పొందాలని నిర్వాహకులు మహేష్, రాజేష్‌లకు సూచించారు. వ్యాపారంలో నిబద్ధత, నాణ్యత ఉంటే తప్పకుండా విజయాన్ని సాధించవచ్చని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్నేహితులు మరియు శ్రేయోభిలాషులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## క్వాంటియం ఇంటర్నేషనల్ స్కూల్ ను ఈరోజు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల గారు ఘనంగా ప్రారంభించారు.







**శంకర్ పల్లి మే 31(ప్రజా జ్యోతి)** శంకర్పల్లి మండల పరిధిలోని మోకిలా గ్రామంలో ఆదివారం నాడు రాష్ట్రంలో ప్రముఖ విద్యా వ్యవస్థలో అగ్రగామిగా కొనసాగుతున్న ఎక్సలేన్సియ గ్రూపుస్ వారి ఆధ్వర్యంలో మోకిలలో ఏర్పాటు చేసిన క్వాంటియం ఇంటర్నేషనల్ స్కూల్ ను ఈరోజు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల గారు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ గారు , మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు గారు , మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ మరియు స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య తదితర ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు మరియు ప్రముఖులు పాల్గొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో ఈ విద్యాసంస్థను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆధునిక మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన బోధన విధానాలు, విద్యార్థుల సమగ్ర వికాసానికి అవసరమైన అత్యుత్తమ వాతావరణాన్ని ఈ పాఠశాల అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఇటువంటి విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని, సమాజ అభివృద్ధికి నాణ్యమైన విద్య ఎంతో అవసరమని అన్నారు. ప్రపంచ స్థాయి విద్యను అందిస్తూ విద్యార్థులను భావి నాయకులుగా తీర్చిదిద్దే దిశగా క్వాంటియం ఇంటర్నేషనల్ స్కూల్ ముందుకుబ సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యా రంగ ప్రముఖులు హాజరై పాఠశాల ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# బదిలీల పంచాయితీ!

బదిలీల 'పంచాయితీ' ముదిరి పాకాన పడింది. మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లోని కొందరు అధికారులు నాలుగేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్నప్పటికీ, తాజా బదిలీల్లో అక్కడి నుంచి కదలకపోవడం విమర్శలకు తావిస్తున్నది. స్థానచలనం నుంచి తప్పించుకునేందుకు అడ్డదారులు సైతం తొక్కుతున్నట్లు తెలుస్తున్నది. ఇక మారుమూల జిల్లాల్లో పనిచేస్తూ.. బదిలీ కావాల్సిన తమకు అన్యాయం జరుగుతుందంటూ ఆ శాఖలోని ఇతర ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేయడం కనిపిస్తున్నది. మంచిర్యాల జిల్లా పంచాయతీరాజ్‌శాఖలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగి ఒకరు బదిలీ నుంచి తప్పించుకునేందుకు తప్పుడు జాయినింగ్ రిపోర్టులు సమర్పించారన్న విమర్శలున్నాయి. గతంలో ఆదిలాబాద్ జిల్లాలో పనిచేసిన ఆ ఉద్యోగి బదిలీపై మంచిర్యాలకు వచ్చి పదోన్నతి పొందారు. నిబంధనల మేరకు నాలుగేళ్లు పని చేయడంతో తప్పనిసరిగా సదరు అధికారి బదిలీ కావాలి. కానీ, బదిలీ నుంచి తప్పించుకునేందుకు మంచిర్యాలలో 3 రోజులు ఆలస్యంగా జాయిన్ అయినట్టు తప్పుడు రిపోర్టు సమర్పించి, సదరు అధికారి బదిలీ నుంచి తప్పించుకున్నారని ఆ శాఖలో పనిచేసే ఇతర ఉద్యోగులే చెబుతున్నారు. అప్పుడున్న డీపీవో రిపోర్టుకు, సదరు ఉద్యోగి సమర్పించిన జాయినింగ్ రిపోర్టుకు సంబంధమే లేదు. మంచిర్యాలలో జాయిన్ కావడానికి ముందు రెండు రోజులు ఆదిలాబాద్‌లో పని చేశానని, జీతం కోసమే 1వ తేదీన ఇక్కడ చేరినట్లు చూపించానని సదరు ఉద్యోగి చెబుతున్నా, ఈ వ్యవహారంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సదరు ఉద్యోగి జాయినింగ్ రిపోర్ట్ తప్పు చూపిస్తే, అడ్డుకోవాల్సిన ఆ శాఖ, జిల్లా ఉన్నతాధికారి ఎందుకు మౌనంగా ఉండిపోవడం, ఆ ఉద్యోగికి వెన్నుదన్నుగా నిలవడంపై పలువురు మండిపడుతున్నారు. ఇక పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న మరో సీనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగికి నాలుగు సంవత్సరాల సర్వీస్ ఆ జిల్లాలోనే పూర్తయింది. కానీ యూనియన్ ప్రతినిధిగా చెప్పుకొని ఆయన బదిలీ నుంచి మినహాయింపు పొందినట్టు చెబుతున్నారు. నిబంధనల ప్రకారం తప్పనిసరిగా బదిలీ కావాల్సిన అధికారులకు యూనియన్ నాయకత్వం ఇంతగా ఎందుకు సపోర్ట్ చేస్తున్నది, ఒకరి స్వార్థం కోసం యూనియన్‌లో మిగిలిన ఉద్యోగులకు అన్యాయం చేస్తారా అంటూ ఆ శాఖ ఉద్యోగులే పెదవి విరుస్తున్నారు.



**మారుమూల ప్రాంతాల్లో మగ్గాల్సిందేనా..**

బదిలీ కావాల్సిన అధికారులు ఇలా పాతుకుపోతుండడంతో అనేక సంవత్సరాలుగా మారుమూల ప్రాంతాలు, ఏజెన్సీ ఏరియాల్లో పనిచేస్తూ బదిలీ కోసం ఎదురు చూస్తున్న అర్హులైన ఉద్యోగులకు అన్యాయం జరుగుతున్నది. బదిలీతో కుటుంబాలకు దగ్గరగా వెళ్లాలన్న వారి ఆశలు నీరుగారి పోతున్నాయి. ఉదాహరణకు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో దాదాపు ఆరేళ్లుగా పనిచేస్తున్న ఓ సీనియర్ అసిస్టెంట్ తప్పనిసరి నిబంధన మేరకు బదిలీ కావాల్సి ఉంది. కానీ, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో ఆయన కేడర్ స్థాయి ఉద్యోగులు లేని కారణంగా ఆయనకు బదిలీ ఆప్షన్ లేకుండా పోయింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో నాలుగేండ్లకు పైగా పనిచేస్తున్న పలువురు ఉద్యోగులదీ ఇదే పరిస్థితి ఉన్నది. మే-31వ తేదీ దాటితే సర్కారు సాధారణ బదిలీలపై నిషేధం విధించనున్న నేపథ్యంలో.. 'మాకు అన్యాయం జరిగితే మళ్లీ సర్కారు బదిలీలకు అనుమతించే వరకూ ఎన్నేండ్లయినా మారుమూల ప్రాంతాల్లో, కుటుంబాలకు దూరంగా, అత్యవసర వైద్య సేవలకు దూరంగా మగ్గాల్సిందేనంటూ' పలువురు వాపోతున్నారు. పారదర్శకంగా బదిలీలపై దృష్టి సారించాలని ఉన్నతాధికారులను కలిసి విన్నవించినా పట్టించుకునే నాథుడు లేకుండా పోయారంటూ బాధపడుతున్నారు. సాధారణ బదిలీల్లో ఉద్యోగులకు ఇంత అన్యాయం జరుగుతున్నా, ఆ శాఖ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**కార్యదర్శుల బదిలీల్లో పైరవీల హవా**

మంచిర్యాల జిల్లాకు సంబంధించి పంచాయతీ కార్యదర్శుల బదిలీల్లోనూ అధికారులు నిబంధనలకు పాతర వేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. జిల్లాలో మొత్తం 308 గ్రామ పంచాయతీలు ఉండగా, 300 మంది విధులు నిర్వహిస్తున్నారు. ప్రతీ జిల్లాలో 40శాతం మేర పంచాయతీ కార్యదర్శులు బదిలీ కావాలి. ఈ మేరకు జిల్లాలో 97 మంది పంచాయతీ కార్యదర్శులు బదిలీ కావాల్సి ఉండగా, ఇందులో దాదాపు 80 మంది దాకా పైరవీ లెటర్లు, ఎమ్మెల్యేల పీఏల రికమెండేషన్‌లతో పోస్టింగ్ కోసం వచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలతో వచ్చిన వారికి బదిలీల్లో పెద్దపీట వేసినట్లు ప్రచారం జరుగుతున్నది. నిబంధనల ప్రకారం సీనియారిటీ, స్పౌజ్ కేసులు, రిటైర్మెంట్ దగ్గరలో ఉన్న వారికి బదిలీల్లో ప్రియార్టీ ఇవ్వాలి. కానీ పైరవీ బలంగా ఉన్నోళ్లకు సీనియారిటీ లిస్టుతో సంబంధం లేకుండానే పోస్టింగ్‌లిచ్చారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం కాకుండా ఇష్టారాజ్యంగా ట్రాన్స్‌ఫర్లు చేశారని పలువురు పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు పలు పత్రికల్లో కథనాలు వచ్చినా పరిస్థితి మారలేదని చెబుతున్నారు. ఈ నెలాఖరుతో ట్రాన్స్‌ఫర్ల ప్రక్రియ ముగుస్తున్న నేపథ్యంలో తమకు జరుగుతున్న అన్యాయాన్ని వెలుగులోకి తేవాలని పలువురు కోరుకుంటున్నారు. ఉన్నతాధికారులేమో పోస్టింగ్‌లకు తీవ్రమైన ఒత్తిడి ఉండటంతో తప్పడం లేదని విస్తుపోతున్నట్లు తెలిసింది. మందమర్రి మండలంలోని ఓ గ్రామ పంచాయతీకి సంబంధించి ఓ నేత దాదాపు 10 మంది పంచాయతీ కార్యదర్శులకు రికమండేషన్ లెటర్లు ఇచ్చినట్లు సమాచారం. ఈ స్థాయి రికమెండేషన్లు వస్తుండటంతో ఏం చేయాలో తెలియక ఉన్నతాధికారులు చేతులెత్తేశారని వినికిడి. మొత్తానికి ఈ నెలాఖరుతో బదిలీల ప్రక్రియ ముగుస్తుందన్న సమయంలో పంచాయతీరాజ్ శాఖపై ఇలాంటి ఆరోపణలు రావడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

# వేసవిలో వృథాగా పోతున్న మూసీ నీరు

**రెండు నెలలుగా కుడి కాల్వకు కొనసాగుతున్న నీటి విడుదల**

**పట్టించుకోని ప్రభుత్వం, అధికారులు**

**ఆందోళనలో ఆయకట్టు రైతులు**

**కేతేపల్లి :** ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాగార్జున సాగర్ తర్వాత రెండో అతిపెద్ద సాగునీటి వనరుగా ఉన్న మూసీ ప్రాజెక్టుపై సీమాంధ్ర పాలనలో ఉన్న మాదిరిగా నీలినీడలు కమ్ముకుంటున్నాయి. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఓ వెలుగు వెలిగిన మూసీ ప్రాజెక్టు అభివృద్ధిలో మళ్లీ వెనుకబడుతోంది. నకిరేకల్, సూర్యాపేట, మిర్యాలగూడెం నియోజకవర్గాల పరిధిలోని రైతులకు జీవనాధారంగా ఉన్న మూసీ ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వలకు నీరు విడుదల కాకుండా నిలిపేసి రెండు నెలలు గడుస్తోంది. అయినా ప్రాజెక్టు కుడి కాల్వ ద్వారా యథావిధిగా దిగువకు నీటి విడుదల కొనసాగుతున్నది. కుడి కాల్వ తూము షెట్టర్ మరమ్మతులు చేపట్టాల్సి రావడంతో లీకేజీల ద్వా రా నీరు దిగువకు వెళ్తోంది. షెట్టర్‌ను పైకెత్తిన సందర్భంలో అది కిందకు దిగకుండా అలాగే ఉంటోందని అధికారులు అంటున్నారు. తాత్కాలికంగా షెట్టర్‌కు మరమ్మతులు చేపట్టినప్పటికీ వారం రోజుల్లోనే మళ్లీ లీకేజీలు ఏర్పడుతున్నాయి. నీటిని నిలిపి వేసిన ఏప్రిల్ నుంచి ప్రాజెక్టు నీటిమట్టం పెరుగుతోంది. ప్రాజెక్టు నీటిమట్టం తక్కువగా ఉన్న సమయంలో 30 నుంచి 50 క్యూసెక్కుల వరకు వృథాగా వెళ్లిన నీరు ప్రాజెక్టు నీటిమట్టం పెరిగినకొద్దీ వృథాగా పోతోంది. ప్రస్తుతం 200 క్యూసెక్కులకు పైగా నీరు కుడికాల్వ ద్వారా దిగువకు ప్రవహిస్తోంది. వృథాగా వెళ్తున్న నీటితో బీడు భూములు తడిసిపోతున్నాయి. ప్రస్తుతం ఆయకట్టు ప్రాంతంలోని చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో నిండి నీటితో కళకళలాడుతున్నాయి. ఎగువ నుంచి వచ్చే ఇన్‌ఫ్లోను నిల్వ చేసి రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో నింపి వానాకాలం సాగుకు నీరందివ్వాలి. ఈ పరిస్థితిని అధికారులు పర్యవేక్షించడంలో విఫలమయ్యారని రైతులు ఆరోపిస్తున్నారు.



**కేసీఆర్ పాలనలో మారిన రూపురేఖలు**

మాజీ సీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో మూసీ ప్రాజెక్టు రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. శిథిలావస్థకు చేరుకున్న ప్రాజెక్టుకు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, కేసీఆర్ సహకారంతో కోట్ల నిధులు మంజూరు చేయించి ఆయకట్టు ప్రాంత రైతులకు అండగా నిలబడ్డారు.ఆయకట్టు రైతులకు రెండు పంటలకు సాగునీటిని అందించడమే ధ్యేయంగా గత ప్రభుత్వం ప్రాజెక్టు అభివృద్ధికి నిధులు మంజూరు చేసింది.రూ.19 కోట్లతో ప్రాజెక్టుకు నూతన గేట్లను ఏర్పాటు చేశారు.ఎర్త్‌డ్యాంపై బీటీ రోడ్డును సైతం నిర్మించారు. నూతన గేట్ల ఏర్పాటుతో ప్రాజెక్టు గేట్ల ద్వారా గాని, కాల్వల షెట్టర్ల ద్వారాగాని నీరు వృథాగా వెళ్లేది కాదు.ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో ఏమాత్రం వర్షం కురిసినా వచ్చే ఇన్‌ఫ్లోను అంచనా వేస్తూ అధికారులు రిజర్వాయర్‌లో నీటి నిల్వను పెంచేవారు.నూతన రాష్ట్రం ఏర్పాటుకు ముందు కేవలం యాసంగిలో, అది కూడా ఆరుతడి పంటలకు మాత్రమే సాగునీటిని అందించేవారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన గేట్లు ఏర్పాటు చేసిన తర్వాత 2018 వానాకాలం సీజన్ నుంచి ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకునేది. దాంతో నాటి నుంచి వానాకాలంలో కూడా రైతులకు సాగునీటిని అందించేవారు.ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల పరిధిలో, రిజర్వాయర్ పరిధిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 40 వేల ఎకరాల వరకు సాగునీరు అందుతుంది. బీఆర్ఎస్ పాలనలో చివరి ఆయకట్టు రైతులకు సైతం సాగునీరు అందేది.

**638.20 అడుగులుగా మూసీ నీటిమట్టం**

మూసీ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి శనివారం 348.37 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది.ప్రస్తుతం కుడి కాల్వకు 200 క్యూసెక్కుల వరకు అవుట్‌ఫ్లో వెళ్తున్నా ప్రాజెక్టు నుంచి ఎలాంటి అవుట్‌ఫ్లో వెళ్లడం లేదని అధికారులు చెప్పడం గమనార్హం. పూర్తిస్థాయి నీటిమట్టం 645 అడుగులు (4.46 టీఎంసీలు)కాగా, ప్రస్తుతం 638.20 అడుగులు(2.82 టీఎంసీలు) ఉన్నట్లు తెలిపారు.

# ఆస్తి తగాదాలు.. యువకుడిపై కత్తితో బంధువుల దాడి

వినాయక నగర్, మే 31 : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గత కొంతకాలంగా బంధువుల మధ్య కొనసాగుతున్న ఆస్తి తగాదాలు కత్తిపోట్లకు దారితీశాయి. తమ బంధువుల ఇంటికి వచ్చిన యువకుడిపై కత్తితో దాడి చేసిన ఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. నిజామాబాద్ నాలుగవ టౌన్ ఎస్ హెచ్ ఓ సతీష్ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

నిజామాబాద్ నగరంలోని అస్మీ కాలనీకి చెందిన సోహెల్ ఖాన్ అనే యువకుడు శనివారం రాత్రి బక్రీద్ సందర్భంగా నగరంలోని పులాంగ్ ప్రాంతంలో ఉండే తమ బంధువులైన షాహిద్ ఖాన్, సాజిద్ ఖాన్‌లను కలిసేందుకు వారి ఇంటికి వెళ్లాడు. అదే సమయంలో అక్కడ ఉన్న జావిద్ ఖాన్ అతని కుమారులు ఫర్హాన్, జియాన్, వారి బామ్మర్ది అక్బర్‌లు కలిసి సోహెల్‌పై అకారణంగా దాడికి పాల్పడ్డాడు తెలిపారు. అక్బర్ అనే వ్యక్తి కత్తితో సోహెల్ తలపై దాడి చేయడంతో తలకు బలమైన గాయమై రక్తస్రావం అయిందని తెలిపారు. గాయాల పాలైన సోహెల్ కాను చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రి తరలించారు. బాధితుడి ద్వారా నాలుగవ టౌన్ ఎస్సై సందీప్ వివరాలు సేకరించారు. అయితే సోహెల్



పై కత్తితో దాడి చేసిన అక్బర్ అనే వ్యక్తికి సాజిద్ ఖాన్‌కు మధ్య ఆస్తి తగాదాలు ఉన్నాయని, దాన్ని దృష్టిలో పెట్టుకొని వారు సోహెల్ ఖాన్‌పై దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడి విషయమై బాధితుడి తండ్రి సలీం ఖాన్ ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తామని ఫోర్త్ టౌన్ ఎస్ హెచ్ ఓ సతీష్ వెల్లడించారు.

## రంగారెడ్డి జిల్లా నూతన డీఈఓగా వెంకటేశ్వర్లు..

**- ప్రస్తుత డీఈవో సురేంద్ర రావు మరో జిల్లాకు బదులు**

**రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన జిల్లాల విద్యాధికారుల బదిలీలు**



**ఇబ్రహీంపట్నం మే 31 ప్రజాజ్యోతి:** విద్యాశాఖ అధికారుల బదిలీల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా నూతన జిల్లా విద్యాశాఖాధికారిగా వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన విద్యాశాఖ అధికారుల బదిలీల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా నూతన జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ)గా వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా డీఈఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న వెంకటేశ్వర్లు రంగారెడ్డి జిల్లా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇప్పటివరకు రంగారెడ్డి జిల్లా డీఈఓగా సేవలందించిన సుశీందర్ రావు బదిలీపై మరో జిల్లాకు బదిలీ అయ్యారు.

## ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందిస్తున్న షైన్ స్కిన్ కేర్



**హైదరాబాద్:** ప్రజలకు అత్యాధునిక, నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో షైన్ స్కిన్ కేర్ సెంటర్ ఆ ఏషియన్ న్యూరో సెంటర్ స్థాపించబడ్డాయి. ఈ సంస్థలను డా. జి.వి.కె.ఆర్. గౌడ్, డా. వాసు చైతన్య, డా. కళ్యాణి కరణం మరియు మురళీ కృష్ణ స్థాపించారు. చర్మం, జుట్టు, సౌందర్య వైద్యం మరియు న్యూరాలజీ రంగాల్లో ప్రపంచ స్థాయి వైద్య సేవలను ప్రజలకు అందించడమే వీరి ప్రధాన లక్ష్యం. మహబూబ్‌నగర్ ప్రజలకు కూడా మెట్రో నగరాల్లో లభించే అత్యుత్తమ వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే సంకల్పంతో ఈ సంస్థలు అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు మరియు రోగి-కేంద్రిత సేవలతో ముందుకు వచ్చాయి.

వైద్య నైపుణ్యం, సాంకేతిక ఆవిష్కరణలు మరియు రోగి-కేంద్రిత సేవలను సమన్వయం చేస్తూ అత్యున్నత నైతిక ప్రమాణాలను పాటించడం ఈ సంస్థల ప్రధాన ధ్యేయం.

షైన్ స్కిన్ కేర్ సెంటర్ ఆ ఏషియన్ న్యూరో సెంటర్ మహబూబ్‌నగర్‌లో ప్రత్యేక వైద్య సేవల విస్తరణలో ఒక ముఖ్యమైన ముందడుగు. ప్రజలు తమ కుటుంబాలకు సమీపంలోనే ప్రపంచ స్థాయి వైద్య సేవలను పొందుతూ మెరుగైన ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం మరియు జీవన నాణ్యతను సాధించేందుకు ఈ సంస్థలు కృషి చేస్తున్నాయి.

## దేవుళ్లు మార్చని బతుకులు.. మహనీయులు మార్చారు!



**చేవెళ్ల, మే 31(ప్రజా జ్యోతి):**

శతాబ్దాలుగా అణచివేత, వివక్షకు గురైన దళిత సమాజ జీవితాల్లో మార్పు తీసుకొచ్చింది దేవుళ్ల కాదని, మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ వంటి మహనీయులేనని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత మందకృష్ణ మాదిగ అన్నారు. వారి ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లి సామాజిక మార్పుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల మండలంలోని ఆలూరు గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలను స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీమ్ భరత్, జానపద గాయకుడు ఏపూరి సోమన్నతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. దేశంలో విశ్వాసాలు, పూజించే దేవుళ్ల కంటే కుల వ్యవస్థ ప్రభావమే ఎక్కువగా ఉందని ఆయన అన్నారు. ఒకప్పుడు దళితులను పశువుల కంటే హీనంగా చూసేవారని, విద్యకు దూరం చేసి సామాజికంగా వెనుకబాటుకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితుల్లో మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు దళితులు, మహిళలకు విద్యా ద్వారాలు తెరిచారని గుర్తుచేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు దళితులు చదువు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలతో పాటు ప్రజాప్రతినిధి పదవుల్లోనూ రాణిస్తున్నారని పేర్కొన్నారు. వార్డు సభ్యుల నుంచి ఎమ్మెల్యేలు, మంత్రుల స్థాయికి ఎదగడానికి రాజ్యాంగమే కారణమని చెప్పారు. జీవితాంతం వివక్ష, అవమానాలు ఎదుర్కొన్న అంబేద్కర్ దళితుల హక్కుల కోసం పోరాడి రిజర్వేషన్లకు బాటలు వేశారని కొనియాడారు. బాబు జగ్జీవన్‌రామ్ చిన్న వయసులోనే కేంద్ర మంత్రివర్గంలో స్థానం సంపాదించి, మహాత్మాగాంధీ, అంబేద్కర్‌లతో కలిసి దేశ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. దేశానికి సుదీర్ఘకాలం సేవలందించిన మహోన్నత నాయకుడిగా ఆయన నిలిచారని చెప్పారు. ఈ ముగ్గురు మహనీయులే దళితుల తలరాతలను మార్చారని పేర్కొన్నారు. అనంతరం

ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ..

అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే తాను ఎమ్మెల్యేగా ప్రజల ముందు నిలబడగలిగానన్నారు. రాజ్యాంగం లేకుంటే సమాజంలో అనేక వర్గాల పరిస్థితి మరోలా ఉండేదని వ్యాఖ్యానించారు. జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయికి చదువు చెప్పి మహిళా విద్యకు పునాదులు వేశారని గుర్తు చేశారు. అంబేద్కర్ అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిన మహనీయుడని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ద్వారా మందకృష్ణ మాదిగ మాదిగ జాతి ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మాల, మాదిగలు వేర్వేరు కాదని, అన్నదమ్ముల్లా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆలూరు గ్రామంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కౌలంపేట భాగ్య శేఖర్ గౌడ్, ఉప సర్పంచ్ మనీషానవనీత గౌడ్, వార్డు సభ్యులు శ్రీకాంత్, నరేందర్, ఐశ్వర్య, వసంత, రాజు, యాదమ్మ, రాజు, కళావతి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మహేందర్, కార్యవర్గ సభ్యులు శంకరయ్య, అశోక్, స్వామి, సుదర్శన్, నర్సింలు, పెష్కరి రాజు, సత్తయ్య, విజయ్ కుమార్, కుమార్, ఆనందం, తోట శేఖర్, రామచంద్రయ్య, నవీన్, రుక్కయ్య, అనంత రాములు, మహేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com